నవతెలంగాణ

మన షాద్‌నగర్

నియోజకవర్గం ప్రత్యేక సంచిక

రంగారెడ్డి | 8 పేజీలు | సోమవారం | 21 ఆగస్టు 2023






వాహ్ వా షాద్‌నగర్ షాన్‌ధార్

- 60 ఏండ్లలో సాధ్యం కానీ అభివృద్ధి
- 10 ఏండ్ల పాలనలో సాధించిన షాద్‌నగర్ కా షాహీన్ అంజన్న
- సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రగతి
- అంజన్న పాలనలో ప్రగతి పథంలో షాద్‌నగర్
- అభివృద్ధి, సంక్షేమమే అంజన్న ప్రధాన ఎజెండా
- షాద్‌నగర్ ఎమ్మెల్యేగా అంజన్న సాధించిన అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం

హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రాతినిధ్యం వహించిన షాద్‌నగర్ నియోజకవర్గం ప్రస్తుతం అభివృద్ధి పథంలో గతంలో సాధించలేని అభివృద్ధి ప్రగతి పరుగులు పెడుతోంది. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కనిపించిన, వినిపించిన సమస్యలను పరిష్కరించి 60 ఏండ్ల షాద్‌నగర్ శాసనసభ పాలకుల పాలనా విధానాలకు భిన్నంగా ప్రస్తుత పాలకులకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న ఉద్యమ నేత, రైతు బిడ్డ షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌పై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-షాద్‌నగర్





శాసన సభ్యులుగా రెండు పర్యాయాలుగా ఎన్నికైన వై. అంజయ్యయాదవ్ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామం లో ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా తనదైన శైలిలో రాజకీయా లకతీతంగా ప్రతిపక్ష నాయకులను సైతం మెప్పించేలా అభివృద్ధి సంక్షేమ ప్రణాళికలతో కనీవినీ ఎరుగని రీతిలో నిధులను సాధించి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన ఘన కీర్తి ఆయనకే దక్కింది. నాటి ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, వైఎస్సార్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులతో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం నియోజకవర్గంలో వివిధ ప్రత్యేక పథకాలను ప్రారంభించారు. కానీ ఒకటి రెండులతోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయి. అయితే పోరాడి సాధించు కున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెచ్చిన వ్యక్తిగా ఆయన ప్రగతి ప్రణాళికలను అందిపుచ్చుకున్న ఎమ్మె ల్యే అంజయ్యయాదవ్ సుదీర్ఘ కాలంగా ప్రజలు ఎదుర్కొం టున్న పట్టణంలోని మెయిన్ రోడ్డు రహదారిని ఆధునీకరిం చడంతో ప్రారంభమైన షాద్‌నగర్ ప్రగతి ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెడుతోంది.

షాద్ నగర్ నియోజకవర్గం

అభివృద్ధి ప్రగతి ఇలా...

- పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.265.75 కోట్లతో బీటీరోడ్లను నిర్మించారు.

- రోడ్డు భవనాల శాఖ నుంచి రూ.39.1 కోట్లలతో వివిధ గ్రామాల్లో బీటీరోడ్లను నిర్మించారు.

- జాంగిర్ పీర్ దర్గా షాద్‌నగర్, మాదారం, కొందుర్గు నుంచి షాద్‌నగర్

నుంచి ఆమనగల్ రోడ్లను ఆధునీకరించారు.

- మిషన్ భగీరథ పథకం ద్వారా నియోజకవర్గంలోని 79,527 ఇండ్లకు 4433.7 కోట్ల నిధులతో నల్ల కలెక్షన్లను అమర్చారు.

- మిషన్ కాకతీయ ద్వారా నియోజకవర్గంలోని రెండు వందలకు పైగా చెరువులను రూ.33 కోట్లతో ఆధునీకరించడంతోపాటు సుందరీకరించారు.

- విద్యుత్ శాఖ ద్వారా 298.1 కోట్లతో 40 నూతన సబ్ స్టేషన్లు 7873 మంది రైతులకు కొత్తగా నూతన విద్యుత్ కనెక్షన్లను ఇప్పించారు. ?

- నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నూతన సీసీరోడ్ల నిర్మాణానికి రూ.613 కోట్ల నిధులను మంజూరు చేయించి నిర్మాణాలు చేపట్టారు.

- నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో 191 కమ్యూనిటీ భవనాలను భవనాలను నిర్మి ంచేందుకు రూ. 14.66 కోట్ల నిధులను సాధించి భవన నిర్మాణాలను పూర్తి చేశారు.

- 710 కోట్ల రైతుబంధు నిధులను సాధించి 71 వేల 733 మంది లబ్దిదారులకు అందజేశారు.

- ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతులకు లక్ష 196 లబ్ధిదారుల కుటుంబాలకు 59.8 కోట్ల అందజేశారు.

- ఆసరా పింఛన్ల ద్వారా నియోజకవర్గంలోని వృద్ధులకు, వితంతులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు ప్రతినెలా రూ.6.54 కోట్లను వెచ్చించి 30.748 లబ్దిదారులకు అందేలా ప్రత్యేక చొరవ చూపారు.

- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 814 మంది యువతుల వివాహానికి రూ.80.16 కోట్లను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి అందజేశారు.

- పాత ఎన్ హెచ్ సెవెన్ హైవే నాలుగు లైన్లుగా విస్తరించేందుకు ప్రభుత్వం నుంచి రూ.112.75 కోట్లు రాబట్టి రోడ్డును సుందరీకరించారు. 8,730 కేసీఆర్ కిట్లను అందించారు.

- 46 నూతన గ్రామపంచాయతీ భవనాలకు రూ.8.24 కోట్ల నిధులను మంజూరు చేయించి భవన నిర్మాణాలను చేపట్టారు.

- 1886 డబుల్ బెడ్రూం నిర్మాణాలకు రూ.100 కోట్ల నిధులను కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపారు.

- టీఎస్ ఐపాస్ పథకం ద్వారా నియోజకవర్గంలో కొత్తగా రూ.2,007 కోట్ల పెట్టుబడులు పెట్టించడంలో సఫలీకృతులయ్యారు. అదేవిధంగా 18,710 మందికి ఉపాధి కల్పించడంలో తనదైన శైలిలో వ్యవహరించారు.

- గొల్ల కురుమలకు 2,938 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయించారు.

మిగతా 2లో...





వాహ్ వా షాద్‌నగర్ షాన్‌ధార్

- 60 ఏండ్లలో సాధ్యం కానీ అభివృద్ధి
- 10 ఏండ్ల పాలనలో సాధించిన షాద్‌నగర్ కా షాహీన్ అంజన్న
- సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రగతి
- అంజన్న పాలనలో ప్రగతి పథంలో షాద్‌నగర్
- అభివృద్ధి, సంక్షేమమే అంజన్న ప్రధాన ఎజెండా
- షాద్‌నగర్ ఎమ్మెల్యేగా అంజన్న సాధించిన అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం



ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం



షాద్‌నగర్ నియోజక వర్గా న్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తాను. నియో జక వర్గం పరిధిలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక వసతులను కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింతా మెరుగు పరుస్తాను. అం దరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకా రంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగు దాం. ప్రజల ఆశీస్సులు దీవెనలతో బీఆర్‌ఎస్ అధికా రంలోకి రావడం ఖాయం. గతంలో ఎన్నడూ లేని విధం గా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తూ దేశానికే దిక్సూచిగా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కేసీఆర్ ఒక్కరికే దక్కుతుంది. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో భారత రాష్ట్ర సమితి కీలక పాత్ర పోషిస్తుంది.

– అంజయ్యయాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే.

(తరువాయి..)

– ఉచితంగా పాడి పశువుల పంపిణీ రూ.15.81 కోట్ల నిధులను హెచ్చించి 1889 యూనిట్ల పాడి పశువుల పంపిణీ చేపట్టారు.

– పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు రూ.44 కోట్లతో ఫీజు రీయింబర్స్మెంట్ అందించారు.

– బీసీ కార్పొరేషన్ ద్వారా 249 మంది లబ్దిదారులకు లబ్ది చేకూరింది.

– మత్స్య శాఖ ద్వారా 43 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడంతో పాటు నూతనంగా 50 సొసైటీలను ఏర్పాటు చేశారు.

– 22 గిరిజన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడంతో పాటు బంజారా భవన్‌కు కోటి రూపాయలు నిధులను సమకూర్చారు.

– నియోజకవర్గ పరిధిలోని తండాలకు గ్రామపంచాయతీలకు రవాణా కోసం రూ.18.2 కోట్లతో బీటీరోడ్ల నిర్మాణాలను చేపట్టారు.

– 900 మంది విద్యార్థులకు సొంత డబ్బులతో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు, భోజన వసతి సౌకర్యాలను కల్పించారు.

– చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.90 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

– కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం రూ.97.1 కోట్ల నిధులను మంజూరు చేయించారు. – షాద్‌నగర్‌లో నూతనంగా మున్సిపాలిటీ భవన నిర్మాణాన్ని ఐదు కోట్ల రూపాయలతో చేపట్టి పూర్తి చేశారు.



– కళాకారుల కోసం ఐదు కోట్ల రూపాయలతో నూతన ఆడిటోరియాలు ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

– నియోజకవర్గంలో రెండు నూతన మండలాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్డీవో కేంద్రాన్ని సాధించారు.

– నియోజకవర్గంలోని 165 మంది రైతులకు వ్యవసాయ ట్రాక్టర్లను పంపిణీ చేయించారు.

– మతసామరస్యానికి ప్రత్యేక నిలుస్తున్న జేపీ దర్గా అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో విశేష కృషి చేశారు.

'మన ఊరి–మనబడి' ద్వారా 1999 పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పథంలో నడిపించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యవస్థను బలోపేతం చేశారు.

– రెండు లక్షల ముప్పై వేల 482 ఎకరాలకు సంబంధించిన భూ రికార్డులను ప్రక్షాళన చేయించారు.

– రూ.16 కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదలకు వైద్య ఖర్చులను అందించి ఆదుకున్నారు.

– నియోజకవర్గంలో ఉచిత డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కల సాకారం చేశారు.

– 4000 కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు సాధించారు.

– కంసాన్ పల్లిలో పశు వీరియోత్పత్తి కేంద్రాన్ని 17 కోట్లతో ఏర్పాటు చేయించారు.

– రైతు ధాన్యం గోదాముల నిర్మించేందుకు రూ.15 కోట్లు మంజూరు చేయించారు.

– నియోజకవర్గంలో షాదీ ఖానాల నిర్మాణం కోసం రూ. రెండు కోట్ల నిధులు మంజూరు చేయించారు.

– మోడల్ మార్కెట్ రూ.47 కోట్లతో నిర్మించేందుకు కృషి చేస్తున్నారు.

– షాద్‌నగర్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడంతో పాటు సీసీరోడ్డుని ఆధునీకరించేందుకు రూ.2.70 కోట్ల నిధులను ఆ శాఖ ద్వారా మంజూరు చేయించారు.

–షాద్‌నగర్ మున్సిపాలిటీకి నేటి వరకు రూ.275.24 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

– మున్సిపాలిటీ కేంద్రంలోని ఈద్గా పునర్నిర్మాణానికి రూ.43 లక్షల నిధులను కేటాయించారు.

– కొత్తగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, రూరల్ సర్కిల్ కార్యాలయం, నందిగామ, కొత్తూరు సర్కిల్ సాధించారు.

– అదనంగా రెండు నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయించారు.

– నియోజకవర్గంలో ఆరు మండలాలతో పాటు నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌ల కోసం రెండు కోట్ల రూపాయలను ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టారు.

– మహిమాన్వితమైన పురాతన ఆలయాల ఆధునీకరణ కోసం రూ.11 కోట్లను దేవాదాయ శాఖ ద్వారా మంజూరు చేయించారు.



ప్రజా సమస్యలకై మా పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.రాజు

నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ(ఎం) నిత్యం అలుపెరుగని పోరాట పటిమతో ముందుకు సాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. రాజు అన్నారు. నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు మాత్రం నానాటికీ పెరుగుతూనే



ఉన్నాయని, ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేని ప్రభుత్వాల పాలనలో సబ్బండ వర్గాలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. అధికారంలోకి రావడం కోసం ప్రజలను ఎన్నికల సమయంలో మభ్యపెడుతూ అనేక హామీలను ప్రకటిస్తూ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ఉంటున్న ప్రభుత్వాలపై తిరుగుబాటు ఎప్పుడూ ఉంటుందని వివరించారు. బీజేపీ అరాచక పాలనలో మతోన్మాదం పెరిగిపోయిందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు బీజేపీలో స్థానం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. ఇప్పటి వరకూ ఎన్నోపోరాటాలతో ప్రజా సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలే పరమావధిగా పనిచేసి నిత్యం ప్రజల్లో ఉంటామని వివరించారు.

షాద్‌నగర్

అసెంబ్లీ ముఖచిత్రం



నవతెలంగాణ-షాద్‌నగర్

పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఒకటి. 2007 నాటి నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారం ఈ నియోజకవర్గంలో ఆనాడు 4 మండలాలు ఉన్నాయి. పునర్విభజన ఫలితంగా ఈ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వుడ్ నుంచి తిరిగి జనరల్‌కు మారింది. ప్రారంభంలో జనరల్ విభాగములో ఉన్న ఈ నియోజకవర్గం 1967లో జరిగిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ఎస్సీలకు కేటాయించబడింది. 1967 నుండి 2007 వరకు ఎస్సీలకు రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా ఉండేది. గతంలో ఈ నియోజకవర్గంలో భాగంగా ఉన్న బాలానగర్, నవాబుపేట మండలంలోని గ్రామాలు పునర్వ్యవస్థీకరణ ఫలితంగా జడ్చర్ల నియోజకవర్గంలో కలిశాయి. మంత్రిగా పనిచేసిన పి.శంకరరావు ఇక్కడి నుంచి 4 సార్లు విజయం సాధించారు. 1952లో తొలి ఎన్నికలలో విజయం సాధించిన బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గానికి 15 సార్లు ఎన్నికలు జరుగగా 11 సార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. 2 సార్లు తెలుగుదేశం పార్టీ, 2 సార్లు బీఆర్ఎస్ విజయం సాధించింది.

నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఎమ్మెల్యేలు వీరే

బూర్గుల రామకష్ణారావు : 1952లో ఇక్కడి నుంచి విజయం సాధించి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. షాజహాన్ బేగం : 1957లో కాంగ్రెస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు. దామోదర్‌రెడ్డి : 1962లో కాంగ్రెస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు. కె.నాగన్న : 1967లో కాంగ్రెస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు. ఎన్.వి.జగన్నాథం : 1972లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి విజయం సాధించారు. బి.కిష్టయ్య: 1978లో కాంగ్రెస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు. 1985లో ఓటమి చెందారు. పి.శంకర్ రావు : 1983, 1989లలో కాంగ్రెస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు, 1994లో ఓటమి, 1999, 2004లలో గెలుపొందినారు. మొత్తం 4 సార్లు ఇక్కడినుంచి గెలుపొందారు. 2009లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి విజయం సాధించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, కిరణ్ కుమార్ మంత్రి వర్గాలలో స్థానం పొందారు.

ఎం.ఇందిర : 1985లో తెలుగుదేశం పార్టీ తరఫున విజయం సాధించారు. 1989లో శంకర్ రావు చేతిలో ఓటమి చెందారు. బక్కని నర్సింహులు : 1994లో తెలుగుదేశం పార్టీ తరఫున విజయం సాధించారు. 2004లో శంకర్‌రావు చేతిలో ఓటమి చెందారు. చౌలపల్లి ప్రతాపరెడ్డి: 2009లో కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. 2014, 2018లో అంజయ్య యాదవ్ విజయ ఢంకా మోగించారు. ప్రస్తుతం 2024లో తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోబోతున్నారు..

ఓటమి చెందిన వారు వీరే

ఎల్.లక్ష్మారెడ్డి : 1952, 1957లలో ఇండిపెండెంటుగా పోటీచేసి ఓటమి చెందారు.(రెండో స్థానంలో నిలిచారు) ఎ.బి.భారి : 1962లో ఇండిపెండెంటుగా పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు. బి.మశ్చీందర్ రావు: 1967లో ఇండిపెండెంటుగా పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు) కంబయ్య: 1972లో ఇండిపెండెంటుగా పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు). బంగారు లక్ష్మణ్: 1978లో జనతాపార్టీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు). పి.రాధాకృష్ణ : 1983లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు). ఎస్.బాలు: 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు. (రెండో స్థానంలో నిలిచారు), అంజయ్య యాదవ్: 2009లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు.

ఆస్తులు సంపాదించడం కాదు

ప్రజాసేవయే పరమావధి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ స్వలాభం కోసం పనిచేస్తాయి
- బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉంటుంది
- అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తా
- కేసీఆర్ రాజకీయాలు పబ్లిసిటీకే పరిమితమయ్యాయి
- బీజేపీ యువ కెరటం ఏపీ మిథున్‌రెడ్డి





ఆస్తులు సంపాదించడం కాదని, ప్రజాసేవయే పరమావధిగా భావించి రాజకీ యాల్లోకి అడుగుపెట్టానని బీజేపీ యువ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సంకల్పంతో ఉన్నాన ని స్పష్టం చేశారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తనయునిగా 2009 సంవత్సరం నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నానని, ఎప్పుడు కూడా రాజకీ యాలను అడ్డుపెట్టుకొని రియల్ ఎస్టేట్ లాంటి దందాలు చేయలేదని, అధిష్టానం అవకాశమిస్తే ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నియోజకవర్గ స్పెషల్ సందర్భంగా బీజేపీ నేత మిథున్‌రెడ్డి నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్, బీజేపీ స్వలాభం కోసం పని చేస్తాయి.. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉంటుంది

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్వలాభం కోసం పనిచేస్తాయి. బీజేపీ మాత్రమే ప్రజల అభివృద్ధిని కోరుకుం టుంది. అందుకే బీజేపీ నేను అభిమానిని. బీజేపీ పాలిస్తున్న రా ష్ట్రాలలో పాలన సజావుగా సాగుతుం ది. అలాంటి పాలనే తెలంగా ణలో రావాలి. బీజేపీ పాలనలోనే రాష్ట్ర ప్రజలకు సమన్యాయం జరుగుతుం ది. నాకు వయస్సు ఉంది ఓపిక ఉంది కాబట్టి నేను ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. గత ఎన్నో రోజుల నుంచి నియోజకవర్గ ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేసి అందరికి అందుబాటు లో ఉంటున్నాను. బీజేపీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు తెలంగాణలో అవకాశం ధీమా వ్యక్తం చేశారు.

అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తాను..

బీఆర్ఎస్ పాలనలో షాద్‌నగర్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. షాద్‌నగర్ నియోజకవర్గంలో నాకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను. నియోజకవర్గ పరిధిలోని ఇప్పటికి కూడా ఎమ్మెల్యే పోలేని గ్రామాలు ఉన్నాయి. పనులు చేశామని చెప్పుకోవడం కాదని ప్రతీ గ్రామాన్ని సంద ర్శించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే ఉంటుంది. మా నాన్న గారైన జితేం దర్‌రెడ్డి ఎంపీ గా ఉన్నప్పుడే చటాన్‌పల్లి ఫ్లై ఒవర్ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటివరకు పని జరగకపోవడం వెనక ఆంతర్యం ఏమిటనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడ కూడా ఇప్పటి వరకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు పథకం కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే చెందుతుందని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది.

కేసీఆర్ రాజకీయాలు పబ్లిసిటీకే పరిమితం..

ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రాజకీయాలు పబ్లిసిటీకి మాత్రమే పరిమితమయ్యాయి. తెలంగాణలో ఒక్కపని చేస్తే దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో పబ్లిసిటీ చేస్తారని విమర్శించారు. రాష్ట్రాన్నీ అప్పుల పాలు చేసి వారి కుటుంబం మాత్రం అన్ని విధాలుగా పదవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను పేర్లు మార్చి ఇక్కడ వాడుకుంటున్నారు. కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తూ కేంద్రాన్నే విమర్శించడం సరైన పద్ధతి కాదు.

అధిష్ఠానం మాటే శిరోధార్యం..

అధిష్టానం ఏమి చెప్పినా ఆ మాట ప్రకారమే ఉండడానికి సిద్ధంగా ఉన్నాను. అధిష్టానం నాకు అవకాశం ఇస్తే బరిలో ఉంటాను. ఒకవేళ నాకు అవకాశం ఇవ్వకుండా పార్టీ ఎవరికి అవకాశం ఇచ్చినా వారికి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. నాకు టికెట్ ఇచ్చి నేను గెలుపొందితే కుల, మత తారతమ్యం లేకుండా నియోజకవర్గ పరిదిలో అందరితో కలిసి మెలిసి ఉంటాను. అభివృద్ధే ఎజెండాగా నియోజకవర్గాన్ని మరింతా అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ యువ కెరటం ఏపీ మిథున్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.











ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- మోడీ పాలన చూసి బీజేపీకి ఆకర్షితున్నై పార్టీలో చేరాను
- బీజేపీ అవకాశం ఇస్తే బరిలో నిలిచేందుకు సిద్ధం
- బీజేపీ సీనియర్ నాయకులు అందే బాబయ్య



షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎందరికో విజయాన్ని అందిం చాను. ఒక్కసారి అవకాశం ఇస్తే వచ్చే ఎన్నికల్లో బరిలో నిలి చేందుకు సిద్ధమవుతానని బీ జేపీ సీనియర్ నాయకులు అం దే బాబయ్య అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు అందే బాబయ్య 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-షాద్‌నగర్



షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో నాకు కార్యకర్తలు ఉన్నారు. మా బీసీ కులస్తులైన ముదిరాజులు ని యో జ కవర్గ స్థాయిలో ఎక్కువ మొత్తంలో ఉన్నారు. నలభై ఐదు ఏళ్ల రాజకీయ అనుభవం నాకుంది. 1984 ఎన్టీఆర్ పార్టీ స్థాపనతో ఆకర్షి తు డై టీడీపీలో సభ్యత్వం తీసుకొని టీడీపీ నాయకు డిగా ఈ నియోజకవర్గంలో పనిచేయ డం మొదలుపెట్టాను. బక్కని నర్సింలు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు నా పాత్ర కీల కంగా ఉందని, ఆ తర్వాత రాజకీయ పరిణా మాల దృష్ట్యా తెలంగాణ ఉద్యమం వైపు నన్ను నడిపించాయి. తెలంగాణ ఉద్యమంలో కీలక పా త్ర పోషించి షాద్‌నగర్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని పార్టీకోసం పని చేశాన ని అన్నారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించి నందుకు గాను నా సామర్థ్యాన్ని గుర్తించినటు వంటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చి సముచిత స్థా నాన్ని కల్పించింది. కానీ తనకు ఒక బీసీ ఉద్య మకారుడిగా, బీసీ నేతగా ముదిరాజుల బిడ్డగా, పేరుగాంచిన బాబన్నకు ఎక్కడో తన నియోజక వర్గంలోని ముదిరాజుల పట్ల సరైన న్యాయం ప్రభుత్వం చేయలేకపోతుందని కొంత అసం పూర్తితోనే ఉండేవాడినని అన్నారు. కేసీఆర్ ప్ర భుత్వం హామీలకే పరిమితమైంది తప్ప, హామీ లు అమలు పరచడంలో విఫలమైందని వివ రించారు. అంతే కాకుండా నేను నమ్మిన నాయ కుడు ఈటల రాజేందర్‌ను అన్యాయంగా అప ఖ్యాతి చేయాలని అర్ధాంతరంగా టీఆర్ ఎస్ పార్టీ నుంచి వెళ్లగొట్టిన అంశం సహించ లేక పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు.

ఈటల రాజేందర్ అడుగుజాడల్లో నడుస్తూ..

ఈటల రాజేందర్ పార్టీకి రాజీనామా చేసిన మారుక్షణ మే ఆలోచించకుండా పార్టీ సభ్యత్వానికి నేను కూడా రాజీనామా చేశాను. హుజురాబాద్ ఎన్ని కలలో క్రియాశీలకంగా పని చేసి ముదిరాజు లందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి రాజేందర్ గెలుపులో ప్రత్యేక పాత్ర పోషించాను.

సొంత సామాజిక వర్గంలో మంచి పేరు..

అందే బాబయ్య సామాజిక వర్గమైన ము దిరాజుల్లో నాకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నా యని అన్నారు. చిన్నతనం నుండే సామాజిక కార్యక్రమాలు పేదల పట్ల ఎనలేని ప్రేమ భా వన, సామాజిక వర్గానికి ఏదో ఒకటి చేయాలనే టువంటి తపన ఉందని వివరించారు. నా సామాజిక వర్గంలోని ఏ యువకుడైన సరే నా గురించి గొప్పగా చెప్పగలరని తెలిపారు. బీసీ నాయకుడిగా ఇతర సామాజిక వర్గాల నాయకు లకు ఎంతోమందికి చేదోడు వాదోడుగా ఉం టూ ఈ నియోజకవర్గంలో రాజకీ య భవిష్యత్తుని అందించినటువంటి గొప్ప నేతగా బాబన్న కు పేరు ఉంది. తను ఇతరుల ను నాయకులను చేయడం తప్పిస్తే తన ఏ రోజు నాయకుడిగా ఎదగా లని ఆలోచించకపో వడం అతని మంచితనానికి నిద ర్శనం. తన సామాజిక వర్గంలో పేదలకు ఏ సమ స్య వచ్చిన, నియోజక వర్గంలో గుర్తొచ్చే మొ దటి పేరు అందే బాబన్న, ఆడబిడ్డల పెళ్లిళ్లకు యువ కుల చదువులకు, ఇతర సేవా కార్యక్రమాలు ధార్మిక ఉత్సవాలకు బాబన్న కడప తొక్కని గ్రామం లేదంటే అతిశక్తి కానే కాదు. 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంతోమం ది నాయకులను తయారు చేసిన ఘనత ఆయనకు ఉంది.

2018 ఎన్నికలలో టీఆర్ఎస్ గెలుపునకు క్రియాశీలక పాత్ర పోషించాను

2018 ఎన్నికలలో నాకు టికెట్ వస్తుం దని ఆశించి కేటీఆర్ హామీతో తిరిగి టీఆర్ఎ స్ అభ్యర్థి అంజయ్య యాదవ్‌కు మద్దతు ఇస్తూ ఆయనను గెలిపించుకుంటామని హామీ ఇచ్చి న ఒక్క కారణంగానే 2018లో అంజయ్య యాదవ్ 72,315 ఓట్లతో తిరిగి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కానీ ఇక్కడి నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి శ్రీ వర్ధన్‌రెడ్డి కేవలం అతి స్వల్ప ఓట్లు 5,162 ఓట్లతో డిపాజిట్ కోల్పోవడం అత్యంత ఆశ్చర్యానికి గురి చేసింది. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాపరెడ్డి కూడా ఓడిపోయారు. వీర్లపల్లి శంకర్ ఇండిపెండెంట్ గా బయటకు వచ్చి చివరలో బీఎస్పీ నుంచి పోటీ చేసి 32 వేలకుపైగా ఓట్లు సాధించారు.

బీజేపీ అవకాశం ఇస్తే బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నాను

నాకు బీజేపీ అధిష్టానం అవకాశం ఇస్తే బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నా. ముది రాజుల సామాజిక వర్గం షాద్‌నగర్ నియోజ కవర్గ పరిధిలో ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. నా కు నా సామాజిక వర్గం మద్దతు పూర్తిగా ఉం ది. కాబట్టి నేను తప్పకుండా గెలుస్తా. నా సా మాజిక వర్గమే కాకుండా బడుగు, బలహీన వ ర్గాల ప్రజల మద్దతు నాకు పూర్తిగా ఉంది. 45 ఏండ్లుగా నేను ఎంతో మందికి సహాయ, సహ కారాలను అందజేశాను. వారందరి మద్దతు నాకు ఉంది. బీజేపీ టికెట్ నాకు వస్తే నేను భా రీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందుతానని అందే బాబయ్య ధీమా వ్యక్తం చేశారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- షాద్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్‌లది గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ
- కాంగ్రెస్ నేత వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను గాలికి వదిలి లాభర్జనే ధ్యేయంగా రాజకీయ నాయకులు పనిచేయతున్నారని వీర్లపల్లి శంకర్ అన్నారు. ఓట్లు వేయించుకుని గెలిచిన తరువాత కోట్లకు పడగలెత్తాలని చూస్తున్నారు తప్పా ప్రజా సమస్యలను పట్టించుకునే నిజమైన నాయకులు కరువయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ అన్నవిధంగా ఉన్నాయి ఆ పార్టీల దోస్తీ అందరికీ తెలిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి నెరవేర్చడంలో విఫలమైందని, బీఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజలు విసుగుచెందారని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-షాద్‌నగర్



కాంగ్రెస్ టికెట్ ఎవరికి వచ్చే అవకాశం ఉంది?

అధిష్టానం టికెట్ నాకు ఇవ్వడానికే సిద్ధం గా ఉంది. ఎందుకంటే అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన నేను నా శక్తీ ఉన్న మేరకు కార్యకర్తలతో కలసి పోరాడాను. కార్యకర్తలంతా నాకు సపో ర్ట్‌గా ఉన్నన్ని రోజులు వెనుదిరిగే సమస్య ఉండ దు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలంగా ఉంది. బీఆర్ఎస్ పథకాలతో ప్రజలు విసిగిపోయారు.

రైతుబంధు గురించి మీ అభిప్రాయం?


రైతుబంధు అనేది ప్రజాధనాన్ని కార్పొరేట్ల కు దోచి పెట్టడానికి తీసుకువచ్చిన పథకం. రైతుబంధు అనేది నిజంగా రైతులకు ఉపయోగ పడాలంటే చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే ఇవ్వాలని, వందల ఎకరాల భూమి ఉన్నవారికి కూడా రైతుబంధు ఇవ్వడం వలన ప్రజల సొ మ్ము వృథా అవుతుంది తప్ప నిజమైన రైతుకు అందడం లేదు. రైతుబంధు అని రైతులకు ఇచ్చి ఎరువులు, విత్తనాల ధరలు విపరీతంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి అగ మ్యగోచరంగా ఉందని గిట్టుబాటు ధర రాక భూ మికి కౌలు ఇచుకోలేక తీవ్ర అవస్థలు కౌలు రై తులు పడుతున్నారు. వందల ఎకరాల భూ మి ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇవ్వకుం డా ఇలాంటి కౌలు రైతులకు రైతుబంధు ఇచ్చిన బాగుండేది.

దళితబంధు పథకం గురించి మీ అభిప్రాయం?

దళితబంధు ద్వారా దళితులను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తుంది. దళితబంధు ఒక బూ టకం, హుజురాబాద్ ఎన్నికల కోసమే దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చారు. దళితబంధు కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తు న్నారు. అంతేకాకుండా దళితబంధు ఎవరెవరికి ఇస్తున్నారో వారి నుంచి రెండు, మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ముఖ్య మంత్రి కేసీఆర్ పత్రికల ముఖంగా చెప్పాడు. కాబట్టి ఈ దళితబంధు పథకం అనేది దళి తులను అణిచివేతకు గురి చేస్తుంది తప్పా అభివృద్ధి చేయదు.

ఇందిరా గాంధీ హయాంలో ఎంతో మం ది దళితులకు భూములు పంచిన ఘనత కాం గ్రెస్‌కి ఉంది. ప్రస్తుత షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సొంత గ్రామమైన ఎలాస్కన్‌పేటలోనే 400 ఎకరాలు దళితులకు భూమి పంచిన ఘనత కాంగ్రెస్‌కి ఉంది.







కాంగ్రెస్ పంచి పెట్టిన భూమిని ఇప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళితుల అభివృద్ధి జరిగింది తప్ప ఏ ప్రభుత్వం కూడా దళితులకు సరైన న్యాయం చేయలేదు.

నియోజకవర్గంలో నిరుద్యోగిత సమస్య ఎలా ఉంది?

షాద్‌నగర్ నియోహకావర్గంలో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. యువతకు సరైన ఉపాదిలేక ఏమి చేయని పరిస్థితిలో ఉన్నారు. ఉన్న కంపెనీలలో కాంట్రాక్టర్లు అంతా ఏకమై ఇతర రాష్ట్రాల నుంచి లేబర్‌ను తరలించి తక్కువ డబ్బులిచ్చి ఎక్కువ సమయం పనులు చేయించుకుంటు న్నారు. కానీ ఇక్కడ ఉన్న యువతకు మాత్రం పనులు కల్పించడం లేదు. అంతేకాకుండా ఇక్కడ ఉన్న కంపెనీల ద్వారా ఎక్కువగా పొల్యూషన్ ఏర్పడుతుంది. ముప్పై శాతం కంపెనీలు పొల్యూషన్ కంపె నీలు ఉన్నాయి కానీ, కానీ పొల్యూషన్ శుద్ధి చేసే కర్మాగారాలు ఒక్కటి కూడా లేకపోవడం విడ్డూరం. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి ఎవరు వచ్చి తనిఖీలు కూడా చేయరు.

డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంపై మీ అభిప్రాయం?

డబుల్ బెడ్రూం పథకం ద్వారా ఇప్పటికి షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కరికి కూడా ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవు. నియోజకవర్గానికి పది వేల నుంచి ఇరవై వేల డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం ఉంటే వారు కట్టించింది మాత్రం చాలా తక్కువ. కాబట్టి ఎవ రికి పంచితే ఎలాంటి గొడవలు జరుగుతా యోనని ఎవరికీ ఇండ్లు పంచకుండా కాలం వెల్లదీస్తున్నారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇచ్చిన చరిత్ర ఉంది.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ గురించి మీ అభిప్రాయం?

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ముసుగులో షాద్‌నగర్ నియోజకవర్గంలో రెండుసార్లు ఓట్లు దండుకొని అధికారంలో ఉన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకుంటే ఓట్లు అడగమని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రజల ముందుకు పోయి ఎట్లా ఓట్లు అడుగుతారో చెప్పాలి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా అక్కడికి తరాకించలేకపోయాడు. రిజర్వాయర్ పనులు మొదలు పెట్టాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ పెట్టినప్పటికీ అధికార పార్టీ మాత్రం మొద్దు నిద్రలో ఉంది.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎంత మందికి మేలు చేకూరుస్తుంది.?

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కార్పొరేట్ ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ ఉన్న ప్రతి వారికి ఉచిత ఆరోగ్య సేవలు అందే వి. ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మొదట గా డబ్బులు ఉన్నవాడు ఆస్పత్రిలో చూయిం చుకున్నాక ఆ తరువాత ఎంతో కొంత సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో ఇస్తున్నారు. పేద ప్రజల కు అవసరమయ్యేది ఉచిత ఆస్పత్రి కానీ బీఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రం సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉంది.

మీరు షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందితే చేసే ముఖ్యమైన పనులు ఏంటీ?

మెట్రో వాటర్ తీసుకొచ్చి షాద్‌నగర్ ని యోజకవర్గ పరిధిలోని అన్ని కుటుంబాలకు అందజేస్తాం. వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సా ధిస్తాం. షాద్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మా ర్చి, సింబాయసిస్ లాంటి యూనివర్సిటీలు పరి సర ప్రాంతాలకు వచ్చే విధంగా కృషి చేస్తాం. మెరుగైన ఆస్పత్రి నిర్మాణం ఏర్పాటు చేస్తాం. ప్రతి మండలానికీ కావాల్సిన ప్రభుత్వ కార్యా లయాలను ఏర్పాటు చేస్తాం. లక్ష్మీదేవిపల్లి రిజ ర్వాయర్ పనులు పూర్తి చేస్తాం. ఇండ్లు నిర్మిం చుకునే వారికి తమ సొంత స్థలంలోనే ఇల్లు నిర్మాణానికి కావాల్సిన ఐదు లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేస్తాం.



షాద్‌నగర్ అసెంబ్లీలో సీట్ల ఫీవర్

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో కంటే బీజేపీలో పెరిగిన ఆశావాహులు
- అధిష్ఠానం నేతలతో ఆశావాహులు బిజీబిజీ
- పైకి ధీమా.. లోపల గుబులు



షాద్‌నగర్ అసెంబ్లీలో సీట్ల ఫీవర్ నానాటికీ పెరుగుతోంది. అసెంబ్లీ బరిలో నిలిచే అభ్యర్థుల్లో రోజు రోజుకూ టెన్షన్ ఎక్కువ అవుతోంది. తమకే టికెట్ అన్న ధీమా మాటలు పైకి మేక పోతు గాంభీర్యంలా అనిపిస్తోన్నా.. లో లోపల టికెట్‌పై గుబులు పట్టుకుంది.

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో దాదాపు ఖరారు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అసెంబ్లీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం వర్గం దాదాపు ఖరారు చేసినట్టు సమాచారం. కాంగ్రెస్ నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌కు టికెట్ ఖరారు చేసినట్టు పార్టీ వర్గాలు నేతల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కి మరో మారు అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరు ఇద్దరు నేతలు అసెంబ్లీ బరిలో ఈ మారు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు అధిష్టానం వద్ద తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. వారి విఫల ప్రయత్నాలు మానుకోవాలని ఇప్పటికే తమ నేతలకు టికెట్టు ఖరారు చేశారని కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు టికెట్ ఆశిస్తున్న నేతలకు సామాజిక మాధ్యమాల వేదికగా చురకలు అంటిస్తున్నారు. ఏదిఏమైనా మరో రెండు నెలల్లో రానున్న ఎన్నికల కోలాహలంలో భాగంగా షాద్‌నగర్ అసెంబ్లీలో టికెట్ ఫీవర్ నెలకొంది.

బీజేపీలో పెరిగిన ఆశావాహులు

షాద్‌నగర్ నుంచి అసెంబ్లీ బరిలో నిలిచే అవకాశం కోసం బీజేపీ నేతలు అధిష్టాన వర్గం నేతల మెప్పు కోసం ఏకంగా ఐదుగురు నేతలు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. వారిలో ఎవరికి టికెట్ వరిస్తుందనే సందేహాలు ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నేతల నుంచి వ్యక్తమవుతున్నాయి.

బీఎస్పీ, టీడీపీలు పోటీలో ఉన్నాయా?

వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఎస్పీ, టీడీపీ నుంచి బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయా లేదా అని వేచి చూడాలి. 2018 ఎన్నికలలో బీఎస్పీకి ముప్పై వేల పై చీలుకు ఓట్లు వచ్చిన చరిత్ర ఉంది. ఈ ఎన్నికల్లో బీఎస్పీ పోటీలో ఉంటుందా అనే విషయంపై నియోజకవర్గ ప్రజలు తర్జనభర్జనలో ఉన్నారు. బీఎస్పీ మాత్రం బీసీలకు టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. గత నాలుగు పర్యాయలుగా టీడీపీ పోటీలో లేని పరిస్థితి ఏర్పడింది. మరి ఈ మారు అయినా పోటీలో ఉంటారా లేదో వేచి చూడాల్సిందే.

వామపక్షాలు బరిలో నిలిచేనా..?

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాల కూటమి తరపున షాద్‌నగర్ అసెంబ్లీ బరిలో నిలుస్తారో లేదో చూడాలి. అసెంబ్లీ చరిత్రలోనే ఇప్పటి వరకు బరిలో నిలిచి విజయం సాధించలేక పోయింది. ఎప్పటిలాగే రాష్ట్ర కమిటీ నిర్ణయానుసారం ఎన్నికల మద్దతు ఎటువైపు ఉంటుందో వేచి చూడాల్సిందే. నియోజకవర్గంలో కొంత ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే బీజేపీ పార్టీకి వ్యతిరేకంగా ఏ పార్టీ విధానాలు ఉంటాయో వారికే వామపక్షాలు మద్దతు ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం. ప్రధానంగా బీఆర్ఎస్ వైపే వెళ్లొచ్చనిరాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

- కేసీఆర్ పాలనలో విద్య, వైద్యం నిర్వీర్యం
- ధరణితో లక్షల కోట్లు దోచుకున్నారు.
- వైద్యరంగం పూర్తిగా ప్రయివేట్ మయం
- దళితబంధు, బీసీ బంధు ఓ దగా
- కాంగ్రెస్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఎట్లా కల్పిస్తారు?
- 70 ఏండ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు
- నాడు ధనిక రాష్ట్రం.. నేడు అప్పుల తెలంగాణ
- బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లను పెంచి పోషిస్తుంది
- బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

70 ఏండ్ల పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు. నాడు ధనిక రాష్ట్రం నేడు అప్పుల కుప్పగా మారింది. కేసీఆర్ పాలలో విద్య, వైద్యం నిర్వీర్యమైంది. ధరణి ఓ దగా లక్షల కోట్లు దోచుకున్న ప్రభుత్వ పెద్దలు. దళితబంధు, బీసీబంధులతో కులాల లోపల చిచ్చు పెడుతున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లను పెంచి పోషిస్తుంది. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నది స్థానిక ప్రజా ప్రతినిధులే. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమైతుందని బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నవతెలం గాణతో ముఖాముఖీగా మాట్లాడారు..

నవతెలంగాణ-కొత్తూరు



ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలన ఏవిధంగా ఉంది?

రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. కోతికి కొబ్బరి చిప్ప ఇస్తే ఎలా ఉంటుందో ఆ విధంగా రాష్ట్ర పరిపాలన కొనసాగుతోంది. ప్రభుత్వ జీతం తీసుకుంటూ నెలకొకసారి పని చేసే ముఖ్యమంత్రి దేశంలో మరెక్కడ లేరు. మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర అధ్వానంగా ఉంది. విద్య, వైద్యం నిర్వీర్యమైంది, ధరణితో లక్షల కోట్ల రూపాయాలను బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారు. బంగారు తెలంగాణలో కనీస రోడ్డు సౌకర్యాలు లేని గ్రామాలు అనేక ఉన్నాయి. రాజధానికి 50 కిలోమీ టర్ల దూరంలో ఉన్న అభివృద్ధిలో మాత్రం వందల కిలోమీటర్ల దూరంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఉంది. రైతులపై సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసి రైతుబంధు పేరుతో ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై మీ అభిప్రాయం?

లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు అనేది ఓ నాటకం భూటకం. ఎన్నికల సమయంలో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుతో ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ప్రారంభమైతే కొందుర్గు, చౌదరిగూడెం, ఫరూక్‌నగర్, కేశంపేట్, బాలానగర్ మండలాలతో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన రైతన్నల తమ బతుకులు మారతాయని ఆశపడ్డారు. కానీ రైతుల ఆశలు అడివాశలయ్యాయి.

షాద్‌నగర్ నియోజకవర్గంలో పరిశ్రమలకు కొదవలేదు. కానీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లేక రోజురోజుకు నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఏమంటారు?

షాద్‌నగర్ చుట్టుపక్కల చిన్న పెద్ద పరిశ్రమలు అనేకం ఉన్నాయి. ఇక్కడ పరిశ్రమలలో కాం ట్రాక్టు మాఫియా రాజ్యమేలుతుంది. ఇక్కడి పరిశ్రమలలో పనిచేసేది స్థానికేతరలే. స్థానిక ప్రజాప్ర తినిధులు కాంట్రాక్టర్లకు మద్దతు పలుకుతూ స్థానిక నిరుద్యోగ యువత కడుపు కొడుతున్నారు. పరిశ్ర మలో ఏ ఒక్కరినైనా ఉద్యోగంలో పెట్టుకోవాలంటే కాంట్రాక్టు అనుమతి లేనిదే పెట్టుకునేది లేదంటూ పరిశ్రమ యజమానులకు హుకుం జారీ చేశారు. నియోజకవర్గంలో సుమారు 100 మంది కాంట్రాక్టర్ల వరకు ఉన్నారు. ఒక్క కాంట్రాక్టర్ సుమారుగా నెలకు రూ.ఐదు లక్షల సంపాదిస్తూ పై వరకు ముడుపులు అందజేస్తున్నారు. స్థానికలకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడానికి కారణం స్థానిక పెద్దలే.

నియోజకవర్గంలో విద్యా, వైద్యం రహదారుల పరిస్థితి ఎలా ఉంది?

నియోజకవర్గంలో విద్య, వైద్యం నిర్వీర్యమయ్యాయి. తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వాస్పత్రిలో ఒక్క శాతం మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు జరిగినవి. చౌదరిగుడ మండలంలోని నంద్యాతాండకు సరైన రోడ్డు సౌకర్యం లేక గర్భిణులు ఆస్పత్రులకు సరైన సమయానికి రాలేక మధ్యలోనే ప్రాణాలను వదులుతున్నారు. చెరుకుపల్లి, లాలాపేట్ తదితర పాఠశాలల్లో ఒకరు ఇద్దరు టీచర్లతోని విద్యా సంవత్సరం నెట్టుకొస్తున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు ఒక్క ఎంఈఓతో విద్యా వ్యవస్థను నడిపిస్తున్నారు. గ్రామాలకు సరైన బస్సు సౌకర్యాలు లేక అనేకమంది విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ పెద్దలకు ఏమాత్రం ఎక్కడం లేదు. ఎమ్మెల్యే స్వగ్రామం ఏ క్లాస్ ఖాన్‌పేట నుండి ప్రతిరోజూ ఎంతోమంది విద్యార్థులు నడుచుకుంటూ కొత్తపేట ఉన్నత పాఠశాలకు వెళ్తున్నారు.

రైతుబంధు ఎలా ఉంది. దీనిపై మీరు ఏమంటారు?

రైతులకు అందించాల్సిన సబ్సిడీలను పూర్తిగా తొలగించారు. యంత్రాలు, ఎరువులు, ఆర్టికల్చర్, డ్రిప్పు తదితర వాటిపై సబ్సిడీలను తొలగించి రైతుబంధు పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నారు. భూస్వాములకు దోచిపెట్టిందుకే రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చారు. రాష్ట్రంలో చిన్న సన్నకారు రైతులకు రైతుబంధు పేరుతో ఐదు పదివేలు ఇచ్చి భూస్వాములకు లక్షల్లో దోచిపెడుతున్నారు. ప్రధానమంత్రి మోడీ పీఎం కిసాన్ పేరుతో ఒక గుట్ట భూమి ఉన్న సంవత్సరానికి రూ. ఆరు వేలు అందిస్తున్నాడు.

రాష్ట్రంలో పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా?

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌వి అన్నీ బూటకపు మాటలే. దళిత ముఖ్యమంత్రి అన్నాడు. దళితులకు మూడెకరాల అన్నాడు. దళితబంధు అన్నాడు. ఇప్పుడేమో బీసీబంధు అంటున్నాడు. దళితులను, బీసీలను మోసం చేసేందుకే ఈ పథకాలు. తమ పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూర్చేందుకే దళితబంధు పథకాన్ని తీసుకువచ్చాడు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో దళితబంధు పథకాన్ని తీసుకువచ్చి నేటికీ అక్కడ పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. బీసీబంధు పేరుతో బీసీలను వేరుచేసి వారిలో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.

ధరణితో రిజర్వేషన్ ప్రక్రియ సులభం అయింది. రైతులకు లాభదాయకంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పెద్దల మాట దీని గురించి మీరేం మాట్లాడుతారు?

ధరణి ఓ బూటకం. ధరణి పేరుతో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను కొల్లగొట్టి ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు కోట్ల రూపాయలను దండుకున్నారు. ధరణితో భూ సమస్యలు తగాదాలు పెరిగి గ్రామాల్లో రైతులు కొట్టుకుంటున్నారు. ధరణి పేరిట సమస్యలు సృష్టించి అధికారులు డబ్బులు దండుకొని సమస్యను పరిష్కరిస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్, ఆసరా పింఛన్ నెలకు రూ.4వేలు అందిస్తాం అంటున్నారు. దీనిపై కామెంట్?

ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగయ్యింది. మళ్లీ లేచి నిలబడాలంటే కల్లబొల్లి మాటలు చెప్పాలే. అందుకు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ వృద్ధులకు రూ. 4వేల పింఛన్ అంటున్నారు తప్పా అవి సాధ్యమయ్యే పని కాదు. రాజ్యాంగం ప్రకారం ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతుల కోసం రిజర్వేషన్ కల్పించాలని ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్ కల్పించారు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ కల్పించామన్నాడు గాని మతాల పేరిట రిజర్వేషన్లు పంచాలని రాజ్యాంగంలో ఎక్కడ లేదు. అట్లాగే పెంచాలనుకుంటే సిక్కులు, జైనులు, పార్సీలు ఇలా 42 మతాల చెందిన వారందరికీ రిజర్వేషన్లు పెంచుతూ పోవాలి.

రాష్ట్రంలో ఎటువంటి పాలన ఉండాలని మీరు అనుకుంటున్నారు?

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమవుతుంది. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంలో బీజేపీ సర్కారు వస్తే విద్యా, వైద్యం రంగాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తాం. నూతన ప్రాజెక్టులను తీసుకొని వచ్చి సాగునీటిని పెంచి రైతే రాజు అన్న సామెతను నిజం చేస్తాం. మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తాం. చిన్న, మధ్య, భారీ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం.



షాద్‌నగర్ ఫ్రీ జోన్

షాద్‌నగర్ నియోజకవర్గంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగే విధంగా పాలన కొనసాగించి షాద్‌నగర్‌ను ఫ్రీ జోన్‌గా చేస్తామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. 'మన నియోజకవర్గం-మన షాద్‌నగర్' కార్యక్రమంలో భాగంగా ఆయన నవతెలంగాణతో ముఖాముఖి కార్యక్రమంలో తన అభిప్రాయాలను పంచుకున్నారు.

నవతెలంగాణ-కొత్తూరు

- పైరవీలకు తావు లేకుండా పాలన
- పోలీస్ స్టేషన్లలో రాజకీయ నాయకుల జోక్యం ఉండదు
- దళితబంధు దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది
- దళిత బంధులో కమీషన్లకు కక్కుర్తి పడితే కఠినంగా శిక్షిస్తాం
- విద్య, వైద్య రంగంలో అనేక మార్పులు
- బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల ఏర్పాటుతో ప్రజల వద్దకు చేరిన ఉచిత వైద్యం
- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతాప్‌రెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారా?

నూటికి నూరు శాతం షాద్‌నగర్ ఎన్నికలలో పోటీ చేయడం తథ్యం.

బీఆర్ఎస్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే, మీరు టికెట్ ఆశిస్తున్నారు. టికెట్ మీకే వస్తుందని అనుకుంటున్నారా?

టికెట్ విషయంలో ఏమాత్రం అనుమానం పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టికెట్‌పై స్పష్టమైన హామీ ఇచ్చారు.

ప్రస్తుతం షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఒక వర్గం మీది ఒక వర్గంగా ఉన్నారు. ఇదే కొనసాగితే మీకు ఎన్నికలలో మైనస్ కాదంటారా?

మా పార్టీలో వర్గాలంటూ ఏమీ లేవు. మా అందరిదీ బీఆర్ఎస్ మాత్రమే మా పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే గెలిపించుకుంటాం.

మీరు ఎమ్మెల్యేగా పని చేసి పదేండ్లు అవుతోంది. ఇన్నాళ్లకు తిరిగి మీరు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇంకా ప్రజలు మిమ్మల్ని గుర్తించుకున్నారని



అనుకుంటున్నారా?

గతంలో నేను షాద్‌నగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో అందరికీ సమన్యాయం జరిగే విధంగా పాలన కొనసాగించాను. ఆ రోజు నేను చేసిన పనులే నేనింకా ప్రజల్లో ఉండగలుగుతున్నాను. నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా ప్రజలు నాకు బ్రహ్మరథం పడుతున్నారు.

ప్రధానంగా మీకు పోటీ ఏ పార్టీ నుండి ఉండవచ్చు?

షాద్‌నగర్ నియోజకవర్గంలో నాకు సరితూగే అభ్యర్థి ఎవరు లేరు. నామినేషన్ వేసిన అనంతరం నియోజవర్గంలో అనేక మార్పులు చేర్పులు జరుగుతాయి. నా ప్రత్యర్థులకు డిపాజిట్ సైతం దక్కదు.

మీ గెలుపునకు ఏ అంశాలు తోడ్పడతాయి అనుకుంటున్నారు?

ముఖ్యంగా నా గెలుపునకు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ప్రజల్లో నాకున్న నమ్మకం నన్ను విజయ తీరాలకు చేరుస్తాయి. ముఖ్యంగా విద్యుత్తు, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా, దళిత బంధు, బీసీబంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారు. దీంతోపాటు గతంలో నేను ఎమ్మెల్యేగా చేసిన సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. వారంతా నా వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారు.

ఎమ్మెల్యేగా గెలుపొందాక ముఖ్యంగా ఏఏ సమస్యలపై దృష్టి సారిస్తారు?

ఎమ్మెల్యేగా విజయం సాధించాక నియోజకవర్గంలో సొంత స్థలాలు ఉండి ఇల్లు లేని నిరుపేద లందరినీ గుర్తించి ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం. విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలన్నింటినీ నిరవధికంగా కొనసాగిస్తాం. సంక్షేమ పథకాలలో అన్ని కులాల వారికి సమన్యాయం జరిగేలా చర్యలు చేపడతాం. పోలీస్ స్టేషన్‌లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తగిన జాగ్రత్తలు తీసుకుంటాం.

దళితబంధు పథకం కేవలం బీఆర్ఎస్ నాయకులకే ప్రవేశపెట్టినట్టు ఉంది? మీ కామెంట్?

పార్టీలకతీతంగా దళితబంధు పథకాన్ని కొనసాగిస్తున్నాం. దళితబంధు పథకంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొనసాగిస్తాం. నిజంగా అర్హులైన వారిని మాత్రమే గుర్తించి దళితబంధు పథకాన్ని వర్తింప చేస్తాం.

దళితబంధు పథకంలో కొంతమంది కమిషన్లు తీసుకొని లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్టు ప్రతిపక్షాల ఆరోపణ రాష్ట్ర దీని గురించి మీరు ఏమంటారు?

దళితబంధు పథకం మాదిగల ఆత్మ గౌరవాన్ని పెంచింది. కమిషన్లు తీసుకున్నట్టు వచ్చిన వార్తలలో వాస్తవం లేదు. ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా దళితబంధు పథకాన్ని అమలు చేస్తా. కమీషన్లు తీసుకున్నట్టు దృష్టికి వస్తే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటాం.

ఎమ్మెల్యేగా గెలుపొందాక షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎలాంటి చర్యలు చేపడతారు?

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగేలా చూస్తాం. పోలీస్‌స్టేషన్లలో రాజకీయ నాయకుల జోక్యం ఉండదు. వ్యాపారస్తులు ధైర్యంగా నియోజకవర్గంలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం. షాద్‌నగర్‌లో అందరికీ సమానంగా ఫ్రీ జోన్ పాలన కొనసాగిస్తాం.

ఎన్నికల ముందే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ప్రస్తావన తీసుకువచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రతిపక్షాల ఆరోపణ దీనికి మీరేమంటారు.?

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఏర్పాటుతో వికారాబాద్ జిల్లాతో పాటు షాద్‌నగర్ ప్రాంతంలోని చౌదరి గూడెం, కొందుర్గు, ఫారుక్‌నగర్, కేశంపేట్, మండలాలు జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, రాజాపూర్ తదితర ప్రాంతాలకు సాగునీరు లభిస్తుంది. కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసు వేయడం వల్లనే ప్రాజెక్టు పనులు ఆలస్యం అవుతున్నాయి. త్వరలోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంభించి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం.

ధరణి ఒక మోసం అంటూ ప్రతిపక్షాల ఆరోపణ దీనికి మీ సమాధానం?

ధరణితో భూ సమస్యలు అధికమయ్యాయనడం అవాస్తవం. ధరణి వలన భూములను సుల భంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా 20 నిమిషాలలో తమ పాసుబుక్ వస్తుంది. ఇంట్లో కూర్చుని వివరాలను చూసుకునే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉంది.

మరొకసారి తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచే హ్యాట్రిక్ కొడుతుందా?

రాష్ట్రంలో బీఆర్ఎస్ వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం తథ్యం. రాష్ట్రంలోని ప్రజ లంతా కేసీఆర్ వైపు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పరిపాలనలో చెరువులన్నీ నిండుకుండలా కళకళలాడుతున్నాయి. విద్య, వైద్య రంగాల్లో అనేక మార్పులు తీసుకువచ్చారు. బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల ఏర్పాటుతో ప్రజలకు దగ్గరగా ఉచిత వైద్యాన్ని తీసుకువచ్చారు. కేసీఆర్ కిట్టు పథకం ద్వారా ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెరిగింది. విద్యారంగంలో ప్రతి నియోజకవర్గానికి గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి అనేకమంది నిరుపేదలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ప్రతి నియోజకవర్గంలో నెలకొల్పబడ్డాయి. మిషన్ భగీరథ పథకం మహిళల ఆత్మగౌరాన్ని నిలిపింది.



ఆడపడుచు బిందె పట్టుకొని బయటికి వెళ్లకుండా ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు వస్తుంది. విద్యుత్, తాగునీరు





రెండింటిని చూసి కేసీఆర్ కు ఓటు వేయడానికి ప్రజలు ఉత్సాహంతో ఉన్నారు.




60 ఏళ్ళ తెలంగాణ కలను సాకారం చేసింది కాంగ్రెస్సే,
కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం, రాష్ట్రంలోనే కాంగ్రెస్‌ను
అధికారంలోకి తెచ్చి తెలంగాణ తల్లి సోనియమ్మకు కానుకగా ఇద్దాం,
భవిష్యత్ తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుదాం.
వీర్లపల్లి శంకర్
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్
టిపిసిసి జనరల్ సెక్రటరీ షాద్‌నగర్ - రంగారెడ్డి జిల్లా
టిపిసిసి జనరల్ సెక్రటరీ, షాద్‌నగర్ - రంగారెడ్డి జిల్లా


BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి
తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధే కేసీఆర్ గారి లక్ష్యం!!
పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది.
టీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం.
షాద్‌నగర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్
గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి.
శ్రీ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
మాజీ శాసన సభ్యులు - షాద్‌నగర్
షాద్‌నగర్ నియోజకవర్గం - రంగారెడ్డి జిల్లా

నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
సోమవారం 21 ఆగస్టు 2023

మద్యం టెండర్లలో మస్తు కిక్కు

- వికారాబాద్ జిల్లాలో రూ.51.90 కోట్ల ఆదాయం
- 2,595 దరఖాస్తులు
- ఆ 59 మంది ఎవరో?
- నేడు డ్రా

మద్యం టెండర్‌తో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒక్క దుకాణానికి పదుల సంఖ్యలో వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు కోసం రెండు లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉండగా వికారాబాద్ జిల్లాలో కూడా అనేకమంది దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 2,595 దరఖాస్తులు వచ్చాయి. వీరిలో 59 ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియను ఈ నెల 21న చేపట్టానున్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి



వికారాబాద్ జిల్లాలో మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. మద్యం షాపుల టెండర్లకు శుక్రవారం ఆఖరి రోజు కావడంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా 2,595 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్నికల కారణం గానే వైన్స్‌లకు డిమాండ్ ఏర్పడిందని, రియల్ రంగం కుదేలు కావడం, ఆ వ్యాపారులంతా మద్యం వ్యాపారానికి మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరంతో పాటు వచ్చే సంవత్సరంలోనూ అసెంబ్లీ, పార్లమెంట్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికలు ఉండడంతో వైన్స్ లకు ఎక్కువగా డిమాండ్ వచ్చినట్లు తెలిసింది. ఎన్నికల సందర్భంగా మద్యం సేల్స్ ఎక్కువగా ఉంటాయని లాభాలు రాబట్టవచ్చని వ్యాపారులు ఆలోచించడంతో దరఖాస్తులు వెల్లువెత్తాయి.

అయితే దరఖాస్తు గడువుకు చివరి రెండు రోజులు అధిక మొత్తంలో టెండర్లు వేశారు. గురువారం 704 దరఖాస్తులు రాగా, ఆఖరి రోజైన శుక్రవారం 794 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ టెండర్లకు సంబంధించి పది రోజుల్లో వెయ్యి దరఖాస్తులు రాగా, కేవలం రెండు రోజుల్లోనే దాదాపు 1,500 వరకు దరఖాస్తులు రావడం గమనార్హం. అయితే జిల్లాలోని 59 మద్యం దుకాణాలకు ఈ నెల 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించగా శుక్రవారం ముగిసింది. జిల్లాలోని వికారాబాద్ డివిజన్‌లో అత్యధిక దరఖాస్తులు రాగా, కొడంగల్ డివిజన్‌లో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి. అయితే మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులతో రూ.51.90 కోట్ల రెవెన్యూ ప్రభుత్వ ఖజానాకు చేరింది.

తాండూరు డివిజన్‌లో 18 మద్యం దుకాణాలకు 576 దరఖాస్తులు, వికారాబాద్‌లో 15 దుకాణాలకు 854, మోమిన్‌పేటలో 6 దుకాణాలకు 335, పరిగిలో 12 షాపులకు 560, కొడంగల్ డివిజన్‌లో 8 మద్యం షాపులకు 270 దరఖాస్తులు వచ్చాయి. అయితే జిల్లావ్యాప్తంగా ఒక్కో మద్యం దుకాణానికి సగటున 40కిపైగా దరఖాస్తులు రాగా, అత్యధికంగా వికారాబాద్ డివిజన్‌లో ఒక్కో మద్యం దుకాణానికి 20 వరకు దరఖాస్తులు రావడం గమనార్హం. అత్యధికంగా వికారాబాద్ డివిజన్‌లో 256, తాండూరులో 212, పరిగిలో 140, కొడంగల్ డివిజన్‌కు 106 దరఖాస్తులు, మోమిన్‌పేట డివిజన్‌లో 80 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు మోమిన్‌పేట డివిజన్‌లోని ఓ మద్యం దుకాణానికి జిల్లాలోనే అత్యధికంగా 80కి పైగా దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో క్యూలో నిల్చొని మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్నారు.

పెద్ద షాపూర్ పీహెచ్‌సీని సందర్శించిన వైస్ ఎంపీపీ నీలం మోహన్

- బాలింతకు కేసీఆర్ కిట్టు అందజేత



నవతెలంగాణ-శంషాబాద్

పెద్ద షాపుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం శంషాబాద్ ఎంపీపీ నీలం మోహన్ సందర్శించారు. బాలింతలకు కేసీఆర్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలతో పాటు పుట్టిన బిడ్డ ఆరోగ్యం కోసం కేసీఆర్ కిట్టు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ చుక్కా పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు చేస్తూ చుట్టుపక్కల ప్రజలకు మేలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రభాకర్ చుక్కా, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కహాని ఫౌండేషన్ సంస్థ సౌజన్యంతో హుడా ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-శంషాబాద్

కహాని ఫౌండేషన్ సంస్థ సౌజన్యంతో శంషాబాద్‌లోని హుడా కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టీల్ గిన్నెలు, చెంచాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మల్లేష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కహాని ఫౌండేషన్ సంస్థ చేయూత అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వంతో పాటు దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు పురోగతిలో ఉన్నాయన్నారు. మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు గల ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి, ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్, వైకుంఠం, ఉపాధ్యాయురాళ్లకృష్ణవేణి, అనురాధ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో సేవాలాల్ ఫర్టిలైజర్ షాప్ దుకాణంను పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో దోమ నాగిరెడ్డి, షాప్ ఓనర్స్ లక్ష్మణ్ నాయక్, సునీల్‌నాయక్, సర్పంచ్ శాంత కొండారెడ్డి, ఎంపీటీసీ నవాజ్‌రెడ్డి, దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు, సురేందర్, ఆంజనేయులు,శంకర్, రాము పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



- శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..
- 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-99సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకే దగ్గర ఉపాధ్యాయులతో కలిసి తమ మధురం జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, నాగయ్య, చారి, ఉమాదేవి, అరుణ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మేము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించినందుకు గర్వపడుతున్నామని వారు అన్నారు. ప్రతీ విద్యార్థి అభివృద్ధిలో గురువుల పాత్ర ఉంటుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పూర్తిగా ఉపాధ్యాయుల మీదనే ఉందని అన్నారు. మా విద్యార్థులు వివిధ రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడే తత్వం ఉండాలని వారు తెలిపారు.

ప్రతి ఉపాధ్యాయుడు తమ విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడాలని కోరుకుంటాడని అదే విద్యార్థులు మాకిచ్చే గురుదక్షిణాన్ని వారు చెప్పారు. అంతకుముందు చనిపోయిన ముగ్గురు ఉపాధ్యాయులు, 14 మంది పూర్వ విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఉపాధ్యాయులతో విద్యార్థులు మెమొటోలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, షఫీ చందు, రవీందర్, లక్ష్మణ్, ఎడ్ల కాడి సూర్యం, అశోక్, శ్రీనివాస్,సురేష్ బాబు, ప్రవీణ్, దశరథ రాజు ఇందిరా, ప్రియదర్శిని, వాసవి, ఎస్.పద్మ, ఎం.పద్మ, సరిత, సుమలత, రజిని, డి.పద్మ భూదేవి, సంధ్యారాణి, దుర్గాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-చందానగర్

మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 79వ జయంతి ఉత్సవాలు చందానగర్ డివిజన్ గంగారాం కాంగ్రెస్ ఆఫీస్‌లో ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జేరిపేటి జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన జీవితాన్ని దేశానికి అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రేణుకమ్మ, వినోద్, విజయ్, జహంగీర్, రాజేందర్, అజీముద్దీన్, రాజన్, రాజేష్, కొండా, శేరిలింగంపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కవిరాజ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు భవనాలు కరువు

- ఆరుబయటనే కొనసాగుతున్న చిన్నారుల చదువులు

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి విద్యాబుద్ధులు నేర్పించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది. చిన్నారుల ఎదుగుదలకు గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారం కూడా అందిస్తున్నారు. ఉన్నతమైన ఆశయంతో ఏర్పడ్డ అంగన్‌వాడీలకు సరిపడా భవనాలు లేక ఆరుబయట సమస్యల నడుమ కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు పట్టణ కేంద్రంలో ఒకే గదిలో రెండు అంగన్ వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారులు కూర్చోవడానికి సరిపడా స్థలం లేక ఆరు బయటనే చదువులను కొనసాగిస్తుండడంతో చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే బాలమృతం ప్యాకెట్లను తీసుకోవడానికి వస్తున్న గర్భిణీలు కూర్చోవడానికి సరిపడా స్థలం లేక ఆరుబయటే నిల్చొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రానికి వేరువేరుగా పక్కా భవనాన్ని నిర్మించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ఘనంగా జడ్పీటీసీ దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-ఆమనగల్

జర్పుల దశరథ్‌నాయక్ (జేడీఎస్) యువసేన ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల దశరథ్ నాయక్‌తో కలిసి ఆయన అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి క్రేన్ సహాయంతో దశరథ్ నాయక్ దంపతులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా డప్పుల దర్వులు, మహిళల కోలాటాలు, డీజే సప్పుడ్లతో బాణసంచా కాల్చుతూ యువకులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జడ్పీ ఛైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, వైస్ ఛైర్మెన్ బాలాజి సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ ఛైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా తదితరులు హాజరై దశరథ్ నాయక్‌ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలతో పాటు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల జడ్పీటీసీ సభ్యులు, ఏఎంసీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు ఆనంద్, జక్కు అనంత్‌రెడ్డి, ఎంపీటీసీలు ప్రియా రమేష్, బొప్పిడి గోపాల్, లచ్చిరామ్ నాయక్, మంజుల గచంద్రమౌళి, సర్పంచులు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి, సులోచన సాయిలు, యాదయ్య రైతు కన్వీనర్ జోగు వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యా నాయక్, ఏఎంసీ డైరెక్టర్ లాయఖ్ అలి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్పతి నాయక్, ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, ఇర్షాద్, శ్రీను నాయక్, లక్ష్మణ్‌నాయక్, టిక్ లాల్‌నాయక్, జేడీఎస్ యువ సేన నాయకులు రమేష్, అంజి, కృష్ణ, శ్రీకాంత్, రాజు, కిషన్, మహేష్, కిరణ్, బిక్య నాయక్, రాజేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.







బహదూర్‌గూడ గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడ గ్రామంలో ఆదివారం ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ కమ్మదనం సుజాత వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ దేవతలకు విశిష్టత ప్రాధాన్యత ఉందన్నారు. గ్రామ సంస్కృతికి గ్రామ దేవతలు చిహ్నాలుగా మిగులుతారని తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతియు తంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాతుకు శ్రీనివాస్, అనిల్, మహేందర్, ప్రభాకర్, వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేత

- పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్



నవతెలంగాణ-మియాపూర్

రెయిన్‌బో స్కై ఆధ్వర్యంలో జరిగిన తొమ్మిదవ తెలంగాణ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీలు దిగ్విజయంగా ముగిశాయి. ఈ పోటీల్లో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల విభాగంలో సింగిల్స్ విజేతగా లక్ష్మీ రిద్వాని టైటిల్ గెలుచుకున్నారు. రన్నర్ అప్‌గా అనుసంజన రెండో స్థానంలో నిలిచారు. బాలుర విభాగంలో సింగిల్స్ విజేతగా జాగర్లమూడి యువ సూర్య టైటిల్స్ సొంతం చేసుకున్నారు. రన్నర్ అఫ్‌గా కృష్ణభార్గవ్ నిలిచారు. బాలికల డబుల్స్ విభాగంలో లక్ష్మీ రిజ్వాని, సరయు జంట టైటిల్ గెల్చుకోగా రన్నర్‌గా ఆరాధ్యరెడ్డి-అవని రెడ్డి నిలిచారు. బాలుర డబుల్ విభాగంలో యువ సూర్యమోహన్- కృష్ణ మోహన్ విజేతలుగా నిలవగా రన్నర్స్‌గా గిరివాసం శశాంక్-వనమాల నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మోహన్ కృష్ణ లక్ష్మీ రిజ్వేల్ టైటిల్ గెలిచారు. వీరికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ బహుమతులు, ప్రైజ్ మనీ, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని అన్నారు. చదువుపైనే కాకుండా వివిధ క్రీడలు, ఇతర కల్చరల్ ఆక్టివిటీస్‌పైన విద్యార్థులు దృష్టి సారించేలా తల్లిదండ్రులు పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ముసరాంబాగ్ మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



వివాహ వేడుకలో ఎమ్మెల్యే పట్నం, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో గుండెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె అర్చన రెడ్డి, అంతారం గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి వివాహ వేడుకలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ప్రమోద్‌రావు, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు నరోతంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకట్‌రావు, బోడి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొర్ర మోతి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని లోయపల్లి గ్రామ బీఆర్ ఎస్ కార్యకర్త కొర్ర దశరథ్‌నాయక్ తల్లి కొర్రమోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి లోయపల్లికి వెళ్లి కొర్ర మోతి కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, బీఆర్ఎస్ లోయపల్లి గ్రామాధ్యక్షులు పాలకూర్ల జానయ్యగౌడ్, బీఆర్ఎస్ యువ జన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అంగోత్ ప్రవీణ్ నాయక్ తదితరులున్నారు.

రసవత్తరంగా తాండూరు రాజకీయం

- అధికార బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికే సీటు వచ్చే అవకాశం
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో కొనసాగేనా..?
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎన్నికల పోటీలో ఉండేనా..?
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉండాలని పట్టుబడుతున్న వర్గీయులు
- కాంగ్రెస్, బీజేపీలో నాయకుల అంతర్మథనం







నవతెలంగాణ-తాండూరు

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తాండూరు నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. అధికార బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికే టికెట్టు రానున్నట్లు జోరుగా ప్రచారం కొనసాగుతుంది. పార్టీ అధిష్టానమూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి టికెట్ ఇచ్చేందుకు సుముకతను చూపుతుంది. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ రానుందని తెలియడంతో ఎమ్మెల్యే వర్గీలో జోష్ మరింత పెరిగింది. ఈసారి ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని పార్టీలో ఉండాలని పార్టీ అధిష్టానం ఇదివరకే ఎమ్మెల్సీ పట్నంతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఎమ్మెల్సీ పట్నంకు ఇంకా నాలుగేళ్లు ఎమ్మెల్సీ పదవి కాలం ఉంది. పార్టీలో మంచి పొజిషన్ ఇస్తామని కుటుంబంలో ఉన్న అన్ని పోస్టులు కూడా వారికే దక్కే విధంగా చూస్తామని పార్టీ అధిష్టానం ఇదివరకే చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. పార్టీలో ఉంటే అధికారం వచ్చేది మనమే కాబట్టి మంత్రి పదవి ఇస్తామని మహేందర్ రెడ్డికి అధిష్టానం తెలిపినట్లు తెలుస్తుంది. మహేందర్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యే టికెట్ తనకు కావాలని పట్టు పట్టినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్సీ వర్గీయులు తప్పనిసరిగా ఎన్నికల బరిలో ఉండాలని మహేందర్ రెడ్డిని ఇంటికి వెళ్లి కోరుతున్నారు. ఎమ్మెల్సీ పట్నం మాత్రం ఆ విషయంలో ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. వర్గీయులు మాత్రం తప్పనిసరిగా ఎన్నికల బరిలో ఉంటారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ పట్నం వర్గీల నమ్మకం ఉంచుతారా లేదా పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తారానేది వేచి చూడాలి. తాండూరులో మాత్రం ఎమ్మెల్సీ పట్నం కాంగ్రెస్ నుండి పోటీలో ఉంటారని వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్సీ పట్నం నియోజకవర్గంలో ముఖ్య నాయకులను కలిసి ఎన్నికల బరిలో ఉంటానని తమకు మద్దతు తెలపాలని కలిసిన సందర్భాలూ ఉన్నాయి. తాండూర్‌లో కాంగ్రెస్, బీజేపీలోనూ టికెట్ ఎవరికి అనేది పూర్తిస్థాయిలో ఫైనల్ కాకపోవడంతో కార్యకర్తల్లో నాయకుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. బీజేపీలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి టికెట్ వస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్థానికంగా బలంగా ఉన్న నాయకులు లక్ష్మారెడ్డి, మురళీకృష్ణ గౌడ్, రమేష్ కుమార్ టికెట్టు వేటలో తమదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్‌లో రమేష్ మహారాజు ఎమ్మెల్యే బరిలో ఉంటారా లేదా అనేది విషయం ఇంకా తేలడం లేదు. గత ఎన్నికల్లోనూ చివరి నిమిషంలో రమేష్ మహారాజ్ ఎన్నికల బరిలో నుండి తప్పుకున్నారు. ఈసారి ఎన్నికల బరిలో ఉంటారా లేదా అన్న విషయం స్పష్టత కనిపించడం లేదు. ఎమ్మెల్సీ పట్నం కాంగ్రెస్‌లోకి వస్తే ఆయనకే కాంగ్రెస్ టికెట్ వస్తుందని పుకార్లు వినిపిస్తున్నాయి. తాండూర్ రాజకీయాలు ఎటు మలుపు తిప్పెనో... వేచి చూడాలి.

చౌడాపూర్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



- మండలాధ్యక్షుడు అశోక్ కుమార్

నవతెలంగాణ-చౌడాపూర్

మండలం కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ...అతి చిన్న వయసులో భారతదేశానికి ప్రధాని కావడం భారతదేశానికే గౌరవమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు విద్యా, వైద్యం, ఉద్యోగ, ఐటీ, అణు ఆయుధాలు, పారిశ్రామిక రంగాన్ని తీసుకొచ్చి దేశ పురోగతిని పెంపొందించి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో యాదయ్యా, సలీం, రాము, లింగం, సీనియర్ నాయకులు బాలయ్య, చందు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'రేవంత్ రెడ్డికి భద్రత సిబ్బందిని తొలగించడం సరికాదు'



నవతెలంగాణ-దోమ

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కేటాయించిన భద్రతా సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం సరైన పద్ధతి కాదని, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రామ్ గోవర్ధన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కేటాయించిన భద్రతా సిబ్బందిని తొలిగించడం సరికాదని పార్ల మెంటు సభ్యులుగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డికి, ప్రభుత్వమే పూర్తి భద్రత కల్పించాలన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కేటాయించిన 202 భద్ర త సిబ్బందిని ప్రభుత్వం ఉపసంహరించుకోవడం సరికాదన్నారు. రాజకీయ కారణాలను దృష్టిలో ఉంచుకొని భద్రతా సిబ్బందిని తొలగించడం ఎంతవర కు సమంజసమని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మొయినాబాద్

రాజీవ్ గాంధీ సేవాలు చిరస్మరణీయమని కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మలి మాణయ్య అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మాలి మాణయ్య రాజీవ్ గాంధీ 79వ జయంతి పురస్కరించుకుని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవాలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ చంద్రా రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు పట్నం రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాదయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు మీనాజుద్దీన్, కె రమేష్ ముదిరాజు, టీపీసీసీ ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజు, టీపీసీసీ కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్‌సెల్ మండలాధ్యక్షులు బొక్క వెంకటరెడ్డి, మండల నాయకులు మర్రి రవీందర్‌రెడ్డి బాలకృష్ణరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నచ్చిన వ్యాపార రంగాన్ని ఎన్నుకుని అభివృద్ధి చెందాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

నచ్చిన వ్యాపార రంగాన్ని ఎన్నుకొని అభివృద్ధి చెందాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి సుశీల ట్రేడర్స్ వ్యాపారాన్ని కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఏ. సురేందర్ యాదవ్, సంగమేశ్వర్ యాదవ్‌లకు శుభాభినందనలు తెలిపారు. అవకాశమున్న ప్రతి ఒక్కరూ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి, ఉన్నత శిఖరాలు చేరాలని వ్యాపార రంగంలో ఉన్న అవకాశాలు యువత ఉపయోగిం చుకోవాలన్నారు. స్వశక్తితో ఎదిగి, నలుగురికి ఉపాధి కలిగేలా ఉండాలని సూచించారు. వినియోగదారునికి నాణ్యమైన సేవలందించి, వారి మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ మొ హ్మద్ గపుర్, షేక్ అబ్దుల్ ఖాదర్, ఎండీ జాహెద్, ఎండీ షబ్బీర్, సలీం పటేల్, మొహ్మద్ ఆఫ్జాల్ ఖాన్, అబ్దుల్ సత్తార్, దీపక్, అక్షయ్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

గంగా తెప్పోత్సవానికి బయలుదేరిన గంగపుత్రులు

నవతెలంగాణ-పరిగి

హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ వద్ద గంగా తెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గంగా తెప్పోత్సవానికి ఆదివారం గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు దుంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూప్‌ఖాన్ పేట్, పరిగి, వికారాబాద్, తాండూరు నుండి గంగపుత్రలు భారీగా తరలి వెళ్లారు. ఆయన మాటాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆనెం నర్సింహులు, డి.వేంకటేష్, డి.నర్సింహులు, డి. అనంతయ్య , డి.ఎలప్ప, ఎ. కృష్ణయ్య అనంతయ్య, ఏ వెంకటేశం, డి శ్రీనివా స్ తదితరులు పాల్గొన్నారు.



'సంక్షేమ పథకాలు తెచ్చిందే రాజీవ్ గాంధీ'



నవతెలంగాణ- శేరిలింగంపల్లి

బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు తెచ్చిందే రాజీవ్ గాంధీ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్‌లు అన్నారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ79వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్‌లు హాజరై రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేనివని ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిదన్నారు. మారుమూల గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాలు గిరిజన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది రాజీవ్ గాంధీ వల్లనే అని గుర్తుచేశారు. దేశానికి కంప్యూటర్, మొబైల్ వంటి ఎలక్ట్రానిక్ ఆధునాతన టెక్నాలజీ తీసుకురావడం రాజీవ్ గాంధీదే అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిపాల్ యాదవ్, నర్సింలు గౌడ్, రాములు గౌడ్, గఫుర్, సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజన్, కుమార్ సాగర్, ముషరాఫ్, అసద్ ఎన్ఎస్‌యుఐ నాయకులు శాంసన్, మహిళా కాంగ్రెస్ నాయకులు రేణుక, లక్ష్మి తదితరులున్నారు.

బూత్ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలి వెళ్దాం



నవతెలంగాణ-మొయినాబాద్

చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించే చేవెళ్ల అసెంబ్లీ బూత్ సమ్మేళనానికి బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని నియోజకవర్గానికి అధిష్టా నం ఇన్‌చార్జిగా నియమించిన కర్నాటక రాష్ట్రం వాలెం టైర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప కార్యకర్త లకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని అ పోజిగూడ సమీపంలో మండల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో చంద్రప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ కేంద్రం తెలంగాణలోని 119 నియోజకవర్గాలకు 119 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేలను ఇన్‌చార్జీ లుగా కేటాయించిన సంగతి తెలిసిందే అందులో భాగంగా చంద్రప్ప మొయినాబాద్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. చివరిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. కష్టపడి పని చేస్తే చేవెళ్లలో గెలుపు ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం 23వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలో 23న జరిగే అసెంబ్లీ యూత్ సమ్మేళనానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సభకు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని సూచించారు. 19ఎస్సీ నియోజ కవర్గంలో భాగమైన చేవెళ్లలో ఎట్టి పరిస్థితుల్లో గెలవాలని నాయకులకు సూచించారు. 19ఎస్సీ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక సమావేశాల్లో భాగంగా మొదటి సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్ రంగారెడ్డి మండలాధ్యక్షుడు మామిడి మధుసూ దన్ రెడ్డి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బట్టు రాజ మల్లేష్ పద్మనాభం అధ్యక్షులు శ్రీకాంత్ చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీపతి యాదవ్ కుమ్మరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సరి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు సాగాలి



- కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్
- జ్యోతి బోటిక్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సరి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు సాగాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ ఏ బ్లాకులో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి బోటిక్ షాపును స్థానిక నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి బోటిక్ షాపు యాజమాన్యం కాలంగి బాలకృష్ణ, రామజ్యోతి, ఆదిలక్ష్మిలను అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..మహిళలు బాహ్య ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధిస్తూ, పలువురు మహిళామణులకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఇంటికే పరిమితం కాకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడుతూ సరి కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. జ్యోతి బోటిక్ షాపు అభివృద్ధి చెంది, పలు శాఖలుగా విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, శ్రీరామ్‌నగర్ ఏ బ్లాకు మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, తోట వెంకట రమణ, వెంకటేష్, శ్రీను, శేఖర్, రామ్, వీరేష్, విజయ లక్ష్మి, రఫీ, వరాలు, మాయావతి తదితరులున్నారు.

అనాథ పిల్లలకు బట్టల పంపిణీ చేసిన క్రాంతి కుమార్



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ గ్రామానికి చెందిన రోడ్డ క్రాంతి కుమార్ ఆదివారం మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామంలో ఉన్న శ్రీ శాంతి అనాథ ఆశ్రమంలో ఉచితంగా బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శాంతి అనాథాశ్రమంలో 30 మంది పిల్లలకు కొత్త దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. అనాథ పిల్లలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమాజం ఎదుగుదలలో ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

మర్పల్లిలో బీఆర్ఎస్‌లోకి పెరుగుతున్న వలసలు





నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పంచలింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ రాందాస్ గౌడ్ మరి కొంతమంది నాయకులు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామాభివృద్ధి కోసమే ఎమ్మెల్యే ఆనంద్‌పై నమ్మకంతో పార్టీలో చేరినట్లు మాజీ సర్పంచ్ రాందాస్ గౌడ్ తెలిపారు. సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్ గౌరయ్య, నాయకులు, అశోక్ రెడ్డి, ఫెరోజ్, బయప్ప, ఎజాస్, రాజిరెడ్డి, హైమద్, వెంకటేష్, శివకుమార్, నరేష్, వారి అనుచరులు కాంగ్రెస్, బీఎస్పీ నుండి 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఆనంద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సామెల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే హక్కు బీఎస్పీ నాయకులకు లేదు



- తాండూరు పట్టణ బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీఎస్పీ నాయకులకు లేదని తాండూరు పట్టణ బీఆర్ఎస్ నాయకులు బీఎస్పీ నాయకుల మాటలను తీవ్రంగా ఖండించారు. తాండూరు పట్టణంలో బీఎస్పీ నాయకులు దొరిశెట్టి సత్యమూర్తి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తాండూర్ పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు సి.రవికుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం తాండూరు పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్, ప్రవీణ్ పటేల్ రాజన్ గౌడ్ మాట్లాడుతూ ..బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర బహుజనుల అభ్యున్నతిక అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ బహుజనుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే పైలెట్ మాత్రమేనన్నారు. గత సంవత్సరం సర్వాయి పాపన్న విగ్రహ దిమ్మను మున్సిపల్ అధికారులు కూల్చిన విషయమై మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ దిమ్మ ప్రతిష్టించేందుకు మున్సిపల్ కలెక్టర్ కార్యాలయాలకు అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపారనికానీ చివరి నిమిషంలో విగ్రహం ప్రతిష్టించేందుకు అనుమతులు లభించని కారణంగా ఆనాడు మున్సిపల్ అధికారులు దిమ్మెను కూల్చారని నాయకులు గుర్తు చేశారు. గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించేందుకు తలపెట్టిన విగ్రహం ప్రతిష్టించే కార్యక్రమంలో అవగాహన లేకుండా ఎమ్మెల్యేను లాగడం ఎంతవరకు సమంజసమని తీవ్రంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఇందూరు బీసీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి చంటి యాదవ్, నాయకులు శశికాంత్, ఎర్రం శ్రీధర్, యోగానంద్, మహేశ్వర్ రెడ్డి, సోముపత్రి, ఎర్రం పవన్, దోమమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు కొత్త శోభ

- 43 పనులకు రూ.61.40 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని 4 మండలాల పరిధిలోని గ్రామీణ రోడ్లకు కొత్త శోభ రానుంది. ఆయా మండలాల్లోని గ్రామాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసే రోడ్డు మార్గాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రతిపదించిన గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పంచాయతీ రాజ్‌శాఖ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 431ను జారీ చేసింది. తాండూరు నియోజకవర్గంలోని 43 రోడ్డు పనులకు రూ.61.40 కోట్లు మంజూరు చేశారు. పెద్దేముల్ మండల పరిధిలోని 18 గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.21.32 కోట్లు, తాండూరు మండల పరిధిలోని 12 రోడ్డు పనులకు రూ.19.40 కోట్లు, యాలాల మండలంలోని 9 రోడ్డు పనులకు రూ.14.42 కోట్లు, బషీరాబాద్ మండలం లోని 4 రోడ్డు మార్గాల అభివృద్ధికి రూ.6.20 కోట్లు మం జూరయ్యాయి. సీఆర్ఆర్ కింద ఈ నిధులు మంజూరు అయ్యాయి. ప్రతిపదించిన అన్ని రోడ్డు పనులకు సీఆర్ఆర్ కింద నిధులు మంజూరు చేసిన పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు ముఖ్యమైన గ్రామీణ రోడ్డు మార్గాల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

ధారూరు కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజునాయక్



నవతెలంగాణ-దారూరు

ధారూరు కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజునాయక్ డాక్టర్ రంజిత్ రెడ్డి పార్లమెంట్ సభ్యులను కోరారు. దారుర్ ఏఎంసీ మార్కెట్‌కి సీసీరోడ్డుకు నిధులు మంజూరు చేయాలని దోర్నాల ఫ్లైఓవర్ బ్రిడ్జి తొందరగా కంప్లీట్ చేయాలని చూడాలని ఎంపీని బీఆర్ఎస్ దారురు మండలాధ్యక్షులు రాజు నాయక్ కోరారు.

నవతెలంగాణ 3
రంగారెడ్డి - వికారాబాద్
సోమవారం 21 ఆగస్టు 2023

గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలి

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేపట్టిన దీక్ష ఆదివారంతో 49వ రోజుకు చేరుకుంది. రిలే దీక్షలో వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య, కొమ్ము చెన్నయ్య ముత్యాలు, ఏదుల లింగయ్య, బొర్ర ఏకోబ్ దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, దామోదర్, మండల్ కృష్ణయ్య, పవన్ వాల్మీకి, వడ్డే స్వర్జన్ రాజు, ఎల్లోజి, కృష్ణాజి జేఏసీ నాయకులు గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పాఠశాలకు కుర్చీల బహుకరణ

నవతెలంగాణ-కొత్తూరు



తమ కుమారుడు జన్మదినం సందర్భంగా అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు సిద్దాపురం గ్రామానికి చెందిన వడ్డే మహేష్ దంపతులు కుర్చీలను బహుకరించారు. సిద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు వడ్డే మహేష్ మానస దంపతుల కుమారుడు వేదాంశ్ మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల సిబ్బందికి కుర్చీలను అందించారు.



ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

- ఎంపీటీసీ పల్లాటి జయనందం
- కాంగ్రెస్ నోముల గ్రామ అధ్యక్షులు పాశం వెంకటేష్‌గౌడ్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని నోముల గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఎంపీటీసీ పల్లాటి జయ నందం, కాంగ్రెస్ నోముల గ్రామ అధ్యక్షులు పాశం వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ భారత దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. నోముల గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వల్లారి ముత్యమయ్య, మేడ మల్లేష్, నాయకులు పల్లాటి జంగయ్య, భర్తల శ్రీశైలం, మోకిల్ల ఉపేందర్ రెడ్డి, కసరమోని జంగయ్య యాదవ్, గంట కృష్ణ, ఎం డి రియాస్ తదితరులు ఉన్నారు.



'దేశ చరిత్రలో రాజీవ్ గాంధీది చెరగని ముద్ర'

నవతెలంగాణ-తలకొండపల్లి

రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలందించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని ఆ చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని, దేశ ప్రజల కోసం ప్రాణాన్ని సైతం అర్పించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిగ్రీ కృష్ణ, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్, కాంగ్రెస్ నాయకులు నరసింహ, రమేష్, కుమార్, మైసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆచారికి వినతి

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం బీజేవైఎం నాయకులు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వగ్గు ప్రభాకర్ మాట్లాడుతూ ఆధార్ సెంటర్ లేకపోవడంతో ఆమనగల్ తలకొండపల్లి మండలాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం సాంకేతిక సమస్యతో మూతపడినట్టు చెప్పారు. ఆధార్ సెంటర్ కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరగా ఆమనగల్ తలకొండపల్లి మండల కేంద్రాల్లో నాలుగు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కల్వకుర్తి మీడియా కన్వీనర్ రవి రాథోడ్, నాయకులు శ్రీశైలం, హన్మంత్, నందు తదితరులు పాల్గొన్నారు.

పొన్నగుట్ట తండాలో మారెమ్మ గుడికి శంకుస్థాపన

నవతెలంగాణ-శంకరపల్లి



శంకర్పల్లి మండలంలోని పొన్నగుట్ట తండాలో గ్రామ సర్పంచ్ సంతోషిని శంకర్ నాయక్ మారెమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన మారెమ్మ దేవాలయం కోసం భూమి పూజ చేశామని తెలిపారు. మా గురువైన సేవాలాల్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో విజయ్ వి. లక్ష్మణ్, వి. జగన్, వి రాము, వార్డు సభ్యులు బాయ్ లక్ష్మణ్, డి. రవి, వి. శంకర్ , వి. రాము, డి. దేవేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మేకల తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. చంద్రశేఖర్ రెడ్డి, వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేలు, ఉప్పల ట్రస్ట్ ద్వారా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి రూ.3వేలు, రేణు రెడ్డి రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జంగయ్య, ప్రశాంత్ రెడ్డి, గురువయ్య , శ్రీనివాస్ రెడ్డి, నరహరి, దశరతం, మాజీ సర్పంచ్ దుబ్బ మైసయ్య, మసన శ్రీనివాసులు, కొండలు,శ్రీనివాస్ రెడ్డి, దశరథ, గంజి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదల కోసం పోరాడిన వీరమహిళ చాకలి ఐలమ్మ







- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-శంకరపల్లి

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్నీ ఎమ్మెల్యే కాలే యాదయ్య జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ మహనీయుల త్యాగాలను గుర్తించి సముచితమైన గౌరవం కల్పించారన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచారి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అని కొనియాడారు. భావి తరాలకు వీరి చరిత్ర తెలియాలనే ఐలమ్మ జయంతి, వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో రూ. 2 కోట్లతో మోడ్రన్ ధోభీ ఘాట్లు నిర్మిస్తున్నట్టు, జిల్లాలో 16 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, రూ.32 కోట్లతో నిర్మిస్తున్నట్టు, శంకర్‌పల్లి మున్సిపాలిటీకి కూడా మోడ్రన్ ధోభీ ఘాట్ మంజూరు అయిందన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, చేవెళ్ల నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తున్న కాలే యాదయ్య వెంటే ఉండాలన్నారు. కరోనా వల్ల ఆర్టీసీ సంస్థ నష్టాల్లోకి వెళ్ళటంతో 43 వేల మంది కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా రేగులరైజ్ చేసినట్టు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్ష పాతిగా, మహిళ సంక్షేమ కార్యక్రమాలతో మహిళ పక్ష పాతిగా, దళిత పక్ష పాతిగా, బీసీ, మైనార్టీ పక్ష పాతిగా, ఉద్యోగాలు ఇస్తూ యువజన పక్ష పాతిగా నిలుస్తున్నారన్నారు. నాడు గ్రామాలకు వస్తే కరెంట్, తాగునీటి కష్టాలపై వచ్చేవారని, రైతులు ట్రాన్స్ ఫార్మరలను ట్రాక్టర్లలో వేసుకొని రిపేర్లకు తీసుకెళ్లవారని, కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్‌తో ఆ కష్టాలు తీరిపోయాయన్నారు. పల్లె ప్రగతితో స్వచ్ఛ గ్రామాలుగా మారాయని, సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని, చివరి మజిలీ ప్రశాంతగా జరిగేలా వైకుంఠ దామాలు నిర్మించినట్టు, కేంద్రం ఇస్తున్న ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో టాప్ 20 లో అన్ని గ్రామాలు తెలంగాణ రాష్టానివే ఉన్నాయాయని మంత్రి సబితా రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను కాళేశ్వరం లాగా ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మోకిల నుంచి టంగుటూరు మధ్యన బ్రిడ్జికి రూ.14 కోట్ల రూపాయలు మంజూరై పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్డు ప్రగతి రిసార్ట్ రోడ్డులో కలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఏనుగు నరసింహ్మా రెడ్డి, మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పాపారావు, వైస్ ఛైర్మన్ వెంకటేష్ ,సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ మార్కెట్, సొసైటి చైర్మన్లు రాజు నాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ఫరీద్, మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్, గోవర్ధన్ రెడ్డి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

యువజనుల సమస్యలపై నిరంతరం పోరాటం



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్
- రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-ఆమనగల్

యువజనుల సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.జగన్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి రెండు రోజుల పాటు హన్మకొండలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల పోస్టర్లను ఆదివారం ఆమనగల్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.జగన్ పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని, నాటి పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ డీవైఎఫ్ఐ దేశంలో యువజనుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని అన్నారు. 1980 నవంబర్ మొదటి వారంలో పంజాబ్ లూథియానా జిల్లాలో ఏర్పాటు చేసిన డీవైఎఫ్ఐ ఒక కోటి 50 లక్షల సభ్యత్వాలతో దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని అన్నారు. మాదేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ 43 ఏళ్ళుగా దేశ రక్షణకై అనేక త్యాగాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. విద్యా, ఉపాధి కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యమని చెప్పారు. కానీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశంలో ఖాళీగా ఉన్న 60 లక్షల పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, పిప్పళ్ళ శివశంకర్, స్థానిక నాయకులు క్రిష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమం

నవతెలంగాణ-షాబాద్

దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతిని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, జయమ్మవెంకట్రావమ్‌రెడ్డి, అశోక్, నాయకులు ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, రవీందర్, సుభాష్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







మున్సిపల్ కార్మికుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా నాయకులు అన్ని దేవేందర్

నవతెలంగాణ-శంకరపల్లి

మున్సిపల్ కార్మికుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు అన్ని దేవేందర్ అన్నారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారందరినీ పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాల్లో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య తదితరులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాత భారతరత్న రాజీవ్ గాంధీ కృషితోనే దేశం సాంకేతిక విప్లవం సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఖాదర్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్, ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ నాయకులు జగన్, శ్రీధర్ నాయక్, పర్వతాలు, సీనియర్ నాయకులు హరిలాల్ నాయక్, వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, పత్య నాయక్, మైసయ్య, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు వస్పుల శ్రీశైలం, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. కడ్తాల్‌లో జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మాలె మల్లేష్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్కోటం బాలరాజ్, లక్ష్మయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ నాయక్, నాయకులు మల్లయ్య, ఇమ్రాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి

నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మున్సిపాలిటీలో డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మాజీ వార్డు సభ్యులు పాపయ్య యాదవ్ కోరారు. శనివారం మేయర్ మహేందర్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాపయ్య యాదవ్ మాట్లాడుతూ బండ్లగూడ కార్పొరేషన్‌లోని ఏడవ వార్డు డివిజన్‌లో పద్మశ్రీ హిల్స్ వద్ద డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. దీంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే జలమండలి మేనేజర్ చంద్రశేఖర్‌తో ఫోన్లో మాట్లాడారు. డ్రయినేజీ సమస్యను మూడు రోజుల్లో క్లియర్ చేసి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.







హెల్త్ కేర్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

స్వయం ఉపాధితో ప్రతి ఒక్కరూ ఎదగాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో గ్రీన్ పార్క్ కాలనీలో చెన్నారం గ్రామానికి చెందిన రవి నాయక్ హెల్త్ కేర్ క్లినిక్‌ని ప్రారంభించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, రైతు అధ్యక్షులు నిట్ట నారాయణ, ఎంపీటీసీ సరిత గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని ఆదివారం కొ్రట గేట్ కెల్ ర్ ఫంక్షన్ హాల్లో గట్టుఇప్పలపల్లి గ్రామానికి కోల శేఖర్, జోల లక్ష్మణ్ వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్విదించారు. కార్యక్రమంలో ఎదుల రాజు, ప్రశాంత్ రెడ్డి, రవిందర్, గురువయ్య, అశోక్ ,దామోదర్, రమేష్, శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్, అంజనేయులు గౌడ్, పవన్ వాల్మీకి, శ్రీను, అంద్ర కృష్ణారెడ్డి, సత్యం వాల్మీకి, నరేందర్ గౌడ్, శివ గౌడ్, రామస్వామి, రంజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కీజ్ గూడలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాచారం




మండల పరిధిలోని మల్కీజ్‌గూడలో వరికుప్పల పాండు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పాండు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీరా శేఖర్, పార్టీ గ్రామ శాఖ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం

- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులుగా వంశీచంద్ రెడ్డి ఎన్నికపట్ల హర్షం





నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసేవారిని అధిష్టానం తప్పక గుర్తిస్తుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పార్టీకి ఎంతో కాలం నుండి సేవలు అందిస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలకమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నిక కావడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగిన చల్లా వంశీచంద్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కల్వకుర్తి శాసన సభ్యులుగా, మహారాష్ట్ర ఇన్‌చార్జిగా, ఏఐసీసీ కార్యదర్శిగా, మహబూబ్ నగర్ పార్లమెంటు ఇన్‌చార్జిగా ఇలా ఏ బాధ్యతలు అప్పగించినా అధిష్టానానికి విధేయుడిగా ఉన్న వంశీచంద్ రెడ్డిని నేడు కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవి అయిన ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నిక చేసినందుకు కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున పార్టీ అధిష్టానానికి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి పాటుపడేవారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- యాచారంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి
- పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-యాచారం

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేశారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని చెప్పారు. ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు ప్రజలంతా కంకణ బద్దులై ఎదురుచూస్తున్నారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు బంగపాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటి నుంచి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కురుమ మంగమ్మ, ధనరాజ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గజ్జి రామకృష్ణ, కొర్ర అరవింద్, లిక్కి పాండురంగారెడ్డి, మోటే శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



అపరిశుభ్రానికి నిలయంగా దండుమైలారం

- సీపీఐ(ఎం) నాయకుల ఆందోళన
- ఆస్పత్రిలో పరిసరాల పరిశీలన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



దండు మైలారంలోని ప్రభుత్వాసుపత్రి అపరిశుభ్రతకు నిలయంగా మారిందని సిపిఎం మండల కమిటీ సభ్యులు లింగస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. రోగుల ఆరోగ్యం బాగు చేయకపోగా వారి కృత రోగాలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చెందారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసేందుకు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రకు నిలయంగా మారాయి అన్నారు. ఏపుగా పెరిగిన చెట్లపై కొంగలు వాళ్లతో నిత్యం మల విసర్జన చేయడం వల్ల దుర్వాసన వెదవలతో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా కొంగలు మృతి చెందుతున్న కుళ్ళిపోయినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు వాటిని తొలగించేవారు లేకపోవడం వల్ల దుర్వాసనతోందని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు దుర్వాసనతో కొత్త రోగాలు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆస్పత్రిలో ట్యాంక్ పై కప్పు మూతలు లేకపోవడంతో, నాచు పేరుకుపోయిందన్నారు. మెట్ల కిందున్న వాటర్ ట్యాంక్ మీద కూడా కొంగలు మల విసర్జన చేయడం వల్ల దుర్వాసన వస్తుందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు అధికారంతో చర్యలు తీసుకోవాలని చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు గుడ్డేటి జంగయ్య, కాకి రమేష్, తింక యాదగిరి, సభ్యులు బండారి గాలయ్య, గుడ్డేటి వెంకటేష్, నీరుడు లింగస్వామి ,పాల్గొన్నారు.

కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ



- సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- మాలెపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్
- బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికిన స్థానికులు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని మాలెపల్లి (చెన్నంపల్లి) గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐకృత ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుపేదల ఇండ్ల నిర్మాణాలకు రూ.5 లక్షలు అందజేత, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.4 వేలు పింఛన్ తదితర వాటిని అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా





గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువాలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తెలగమల్ల రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణా రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జగన్, సీనియర్ నాయకులు బొబ్బిలి, మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, నర్సింహ, వెంకటేష్, మహేష్, యాదయ్య మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గౌలిదొడ్డిలో..ఘనంగా బోనాలు





- బోనం సమర్పించిన చైర్పర్సన్
- మొక్కలు చెల్లించుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-గండిపేట్

శ్రావణ మాసంలో అంగరంగ వైభవంగా బోనాల సంబురాలు నిర్వహించారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీలో గౌలిదొడ్డి గ్రామంలో బోనాల సంబురాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనంతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గౌలు దొడ్డి గ్రామస్తులు, వివేకానంద కాలనీవాసులు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా పెరుమాండ్ల విక్రమ్

నవతెలంగాణ-యాచారం



దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాండ్ల విక్రమ్‌కు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం అతనికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బచ్చు గల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ మోర్చా బలోపేతానికి బాధ్యులంతా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. సీఎం కేసీఆర్ దళిత సమాజాన్ని మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, నాయకులు వెంకట్ రెడ్డి, రమేష్, మాజీ సర్పంచ్ విజయకుమార్, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టాటా నగర్‌లో పరుపుల గోదాంలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-రాజేంద్రనగర్



పరుపుల గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించి ఘటన ఆదివారం మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టాటా నగర్‌లో ఫహిం(ఇమ్రాన్) అనే వ్యక్తి పాత బట్టలతో పరుపులు కంపెనీ నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా పరుపుల కంపెనీలో మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గమనించిన పరిశ్రమలోని కార్మికులు పోలీసులకు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, జీహెచ్ఎంసి డిఆర్ ఎఫ్ సిబ్బంది సహకారంతో మూడు ఫైర్ ఇంజన్‌ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సుమారుగా 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల వల్ల జరిగిందా అని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతికి చిహ్నం

- బిఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- నంది వనపర్తిలో శ్రీ పోచమ్మ తల్లి బోనాలు
- ఆయనను సన్మానించిన బోనాల ఉత్సవ కమిటీ

నవతెలంగాణ-యాచారం



బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నంగా నిలుస్తుందని బి.యస్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో శ్రీ పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో బోనాల పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. నంది వనపర్తిలో ఇంత పెద్ద మొత్తంలో బోనాల పండుగ నిర్వహించడం సంతోషకరమైన విషయమని చెప్పారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా డప్పుల వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య జోరందుకున్నాయని వివరించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరం గౌరవించాలని ఆయన పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంఘిగూడ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు





- దర్జాగా ఆక్రమణలు
- రోడ్డు, ప్రహారీ నిర్మాణాలు
- హైకోర్టు ఆదేశాలతో రెవెన్యూ అధికారుల కదలిక

నవతెలంగాణ-శంషాబాద్

వందల కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూమిని దర్జాగా కబ్జా చేసి రోడ్లు వేసి కబ్జాదారులు దర్జాగా ఆక్రమిస్తున్నారు . రెవెన్యూ అధికారుల అలసత్వంతో అత్యంత ఖరీదైన ప్రదేశంలో అక్రమార్కులు ప్రభుత్వ భూములు యథేచ్ఛగా కబ్జా చేస్తుండటం ఆందోళనకు గురి చేస్తున్నది. శంషాబాద్ మండలంలోని సంఘీగూడ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 117 /2, 117/2 ఎ,117 /2ఎఎ, 117/2ఇ, 117/2 ఇఇ లలో 438 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమి అక్రమార్కులు ఆక్రమించడమే కాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాలు, భూమిలో విశాలమైన రోడ్లు నిర్మాణం చేసుకున్నారు. ప్రభుత్వ భూములు దర్జాగా ఆక్రమించుకొని రోడ్లు నిర్మాణం చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని గతంలో స్థానికులు స్థానిక రెవెన్యూ అధికారులకు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదు. దీంతో స్థానికంగా ఉండే వ్యక్తులు ఏకంగా హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. విచారించిన హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారంటూ ఘాటుగా ప్రశ్నించింది. దీంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (గిర్ద వార్) దేశపాగ సంజీవ నిన్న (శనివారం) సంఘీగూడ రెవెన్యూలోని సర్వే నెంబర్ 117/2లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన మాట వాస్తవమేనని నిర్ధారించారు. ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేసి రోడ్లు వేసి ఫ్రీ కాస్ట్ నిర్మాణాలు చేపట్టిన కెఎల్ఆర్ ఏకో కంస్ట్రక్టివ్ బై అనురూప్ కే. లక్ష్మారెడ్డి రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిధులతో పాటుతో కేఎల్ఆర్ ఏకో కంస్ట్రక్టివ్ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రోత్సాహంతో నిర్మాణాలు చేపట్టిన వహీదోద్దీన్ అజ్మీ అజిమోద్దిన్ అజ్మీ, మహమ్మద్ ఫరీదోద్దీన్ అజ్మీ, నిజామోద్దీన్ అజ్మీ అనే వ్యక్తుల పై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేశారు. హైకోర్టు ధర్మసనం విచారించి ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు అయితే లేవు. కేసులు నమోదు చేసిన అధికారులు ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంటారా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



మున్సిపల్‌లో లోపించిన పారిశుధ్యం

- వార్డుల్లో తొలగని చెత్త
- చెత్తతో కంపుగొడుతున్న వైనం
- వార్డుల్లో పారిశుధ్యంపై చొరవ చూపని మున్సిపల్ అధికారులు
- మున్సిపల్‌లో అస్తవ్యస్తంగా మారిన శానిటేషన్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్‌లో శానిటేషన్ విభాగం అస్తవ్యస్తంగా మారింది. మున్సిపల్‌లో ఏ వార్డులో చూసినా చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. అసలే వానా కాలం కావడంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు. తాండూరులో పారిశుధ్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి కొన్న స్వీపింగ్ మిషన్ మూలన పడింది. పారిశుధ్యం లోపించడంతో ప్రజలు ఇబ్బందులు పడి రోగాల పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. తాండూరు పట్టణ ప్రజలు అసలే రోడ్లు, వాయు కాలుష్యంతో ఇబ్బందులు పడుతుంటే దానికి సరిపోదంటూ మళ్లీ పైనుంచి శానిటేషన్ ఇబ్బందులు ప్రజలను అనేక వ్యాధుల బారిన పడేస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో శానిటేషన్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను ఎత్తేయడంలో శానిటేషన్ విభాగం పూర్తిగా విఫలమైంది. తాండూరులో రోజు వార్డుల్లో పూర్తి స్థాయిలో తొలగించడం లేదు. మున్సిపల్‌లో శానిటేషన్‌పై పర్యావేక్షణ లేకపోవడం కారణంగానే సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అధికారులు, చూసీచూడనట్లు వ్యవహారించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని ఉన్నతాధికారుల, నాయకుల దృష్టికి తీసుకొస్తున్న యథావిధిగానే శానిటేషన్ సమస్య నెలకొంటుందని అధికార పార్టీ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపల్‌లో ట్రైసైకిళ్లు, ట్రాక్టర్లు, ఆటోలు పోని ప్రదేశాలకు గల్లీలకు ట్రైసైకిళతో చెత్త సేకరణ జరుగుతుందన్నారు కానీ అమలు కావడం లేదు. పట్టణంలో శానిటేషన్ మెరుగు పడేందుకు గతంలో రూ. 13 లక్షల 40వేలతో ట్రైసైకిళ్లు, తోపుడు బండ్లు కొనుగోలు చేసి శానిటేషన్ సమస్య పరిష్కారిస్తమ న్నారు కానీ సమస్య పరిష్కారం కావడం లేదు. ఇచ్చిన ట్రైసైకిళ్లు మూలన పడ్డాయి. పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. ఇప్పటికైన జిల్లా ఉన్న తాధికారులు స్పందించి పట్టణంలో శానిటేషన్ సమస్యను బాగు చేయాలని పట్టణంలో శానిటేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి



- కర్ణాటక రాష్ట్రం రాజరాజేశ్వరి నియోజకవర్గ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలని కర్ణాటక రాష్ట్రం రాజరాజేశ్వరి నియోజకవర్గ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మునిరత్నం నాయుడు సంగీత రెస్టారెంట్ బాంకెట్ హాల్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్తా 100 రోజులు పార్టీకి పూర్తి సమయం కేటాయించాలని కనీసం 10 మంది కార్యకర్తలను తయారు చేయాలని ఎమ్మెల్యేగా పోటీపడేవారు ప్రజల్లో మమేకం కావాలని సూచించించారు. నియోజకవర్గం కాస్మోపల్టన్ కల్చర్ ఉన్న నియోజకవర్గంలోని ఎక్కువమంది ఓటర్లు బీజేపీకి అనుకూలంగా ఉంటారన్నారు. కన్వీనర్ రాఘవేందర్ రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల యోగానంద్, డాక్టర్ కొరదాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొవ్వా సత్యనారాయణ, రవికుమార్ యాదవ్, జానకి రామరాజు, సురభి రవీందర్ రావు, జాయింట్ కన్వీనర్ మణిభూషణ్, జిల్లాలోని నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి









- తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా
- ఎమ్మెల్యే ఆదేశాలతో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తాండూరు

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మ న్ విఠల్ నాయక్, యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బషీరాబాద్ మండలాధ్యక్షులు నర్సిరెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డిలు అన్నారు. ఆదివారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో బషీరాబాద్, యాలాల మండలాలకు చెం దిన మైనార్టీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు తాహేర్ బాండ్, గొట్టిగా సర్పంచ్ సాబెర్, సీనియర్ నాయకులు రజాక్, బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, అచ్యుతపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఆశన్న, ఎఫ్‌పీఓ శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ లాలు ముదిరాజ్ మైనార్టీ నాయకులు ముస్తఫా, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, రామచంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మ హేశ్వర్ రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పరిగి

ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి నివాసంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి రామ్మోహన్ రెడ్డి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ పంచాయతీ వ్యవస్థను, టెలికం రంగాన్ని తీసుకొచ్చి దేశ ప్రగతికి మూల కారకుడు అయ్యాడని కొనియాడారు. స్థానిక సంస్థల బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎనలేదని, ప్రధానిగా రాజీవ్ గాంధీ పనిచేసిన కాలంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నూతన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత అతనికి దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరశురాం రెడ్డి, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జిల్లా స్పోక పర్సన్ శ్రీనివాస్ గుప్తా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తౌరియా నాయక్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, జగన్మోహన్ గుప్తా, జంగయ్య, బందయ్య, శ్రీకాంత్ రెడ్డి, జగన్, ఎజాజ్ , నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





దోమ గ్రామానికి చెందిన పుట్నాల వెంకటయ్యకు చెందిన ఆవు ఆదివారం పొలం దగ్గర మేస్తుండగా నాగుపాము కాటు వేసింది. దీంతో కాటు వేసిన 20 నిమిషాల్లో నోట్లో నురగలు కక్కుతూ మృతి చెందింది. ఆవు విలువ రూ.55 వేలు ఉన్నదని నష్ట పరిహారం అందించాలని బాధిత రైతు కోరారు.

నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో సేవాలాల్ ఫర్టిలైజర్ షాప్ దుకాణంను పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో దోమ నాగిరెడ్డి,,షాప్ ఓనర్స్ లక్ష్మణ్ నాయక్,సునీల్ నాయక్, సర్పంచ్ శాంత కొండా రెడ్డి,ఎంపిటిసి నావాజ్ రెడ్డి,దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి, ఎంపిపి అరవింద్ రావు, సురేందర్,ఆంజనేయులు,శంకర్, రాము, తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-దోమ**